పీతనం రక్తం। సంకోచం। పిశునం। యీ రెండు సంకోచ పిశునం అనే నామాలు
రుకారాంతపుల్లింగా కొందరు చెప్పుదురు। రక్తసంకోచమని కొందరందురు
బాహ్లీకం పీతనం వీరం పిశునం రుధిరం కాంచనాభం
కాశ్మీరం పీతగంధం రక్తం। తద్వాకాంతే [illegible]
అని ప్రతాపురులు అన్నారు గనుక। ధీరం। వకారాంతాది ధకారాదిగా కొందరు చె
ప్పుదురు। ధైర్యవత్సువ విధృత్సు ధీరత్నిబంధం [illegible] అనే విఘంటు
గను వే। లోహితచందనం। యీ ౧౧ నామాలున్నా కుంకుమ పేళ్లు। లాక్షా। రాక్షా। జ
తు। యీ శబ్దం ఉకారాంత నపుంసకలింగం। యావః। అలక్తః। ద్రుమా
మయః। యీ ఆరున్నూ లక్క పేళ్లు। లక్షా అని పాఠాంతరం। రక్షా లక్షా
లక్షు యే। అనే అనేకార్థ వచనం। లవంగం। దేవకుసుమం। శ్రీసంజ్ఞం। ఈ
యీ ౩ లవంగాల పేళ్లు। జాయకం। కాలీయకం। కాలానుసార్యం। యీ ౩
పచ్చపట్టె గంధం పేళ్లు। నల్లని గంధద్రవ్యం పేరని కొందరందురు। జాపక
మనే దిక్కున। జాపక మని కాకారమధ్యంగాను కొందరు చెప్పుదురు
వంశికం। అగరు। రాజార్హం। లోహం। క్రిమిజం। జొంగకం। యీ
ఆరున్నూ అగరు పేళ్లు। కాలాగరు। అగరు। యీ ౨ నల్ల అగరు పేళ్లు। మం
గళ్యా। యీ శబ్దం మల్లె పువ్వుల పరిమళం గల అగరు పేరు। యక్షధూపః
సర్జరసః। అరాళః। [illegible] యీ శబ్దం [illegible] వను యేరాళః [illegible]

మనుష్యవర్గః

నేత్రాంబుప్రభృతులయందుంటకు సుధుః। రాశః॥ అని శేషాదిగానున్నకాం

ధరం దురుః। సర్జరసః॥ బహుంధరాపః। యీ అయిదున్ను సర్జరసం పేళ్లు

వృకధూపః॥ కృత్రిమధూపః॥ యీ రెండున్ను అనేకపరిమళవస్తువులు గలా

చి చేసిన ధూపం పేళ్లు। తురుష్కః। పింకః। సిల్హః। యావనః॥ యీ నా

లుగున్ను తురకదేశమందు పుట్టిన అందుగ ధూపం పేళ్లు। పాయసః

శ్రీవాసః॥ వృకధూపః॥ యీ శబ్దం కృత్రిమధూపమని గన్ను। శ్రీవేష్టః సర

ళద్రవః॥ యీ అయిదున్ను సరళదేవదారు బంక పేళ్లు। మృగనాభిమృ

గమదః॥ కస్తూరి। యీ మూడున్ను కస్తూరి పేళ్లు। కేవలనాభిశబ్దము

న్ను కస్తూరి పరియాయంగా గలదు। ---

సురాష్ట్రియయోర్నాభిః పుంసి ప్రాగణ్యకేద్యయోః

చక్రమధ్యేతు ప్రభాసే స్త్రియాం కస్తూరికావదే

అని త్రికాండశేషమందు। ప్రాణిలింగమయిన నాభిశబ్దము। స్త్రీలింగపు

ల్లింగాలయందుంగమక మృగనాభి యనే భిన్నప్రాణిలింగమెంగను కేపు

ల్లింగ స్త్రీలింగాల్లయందు। కక్కోలం। కోలకం। తక్కోలకం। యీ శబ్దముం కే

కోలకవననిన్ని పాలంగద్దు। కోశఫలం। యీ మూడున్ను తక్కోలాలపే

ళ్లు। కర్పూరం। ఘనసారం। చంద్రసంజ్ఞః। సితాభ్రః। హిమవాలుకా

యీ అయిదున్ను కర్పూరం పేళ్లు। గంధసారః। మలయజః। భద్రశ్రీ

అమరకోశం ఆంధ్ర వ్యాఖ్యానం గ్రంథము ---

చందనః। యీ నాలుగున్ను శ్రీగంధం పేళ్లు। తైలపర్ణికం। గోశీర్షకం। హరి

చందనం। యీ శబ్దమునన్ను హరిచందనం పేళ్లు। తిలపర్ణం। పత్రాంగం। రంజ

నం। రక్తచందనం। కుచందనం। యీ అయిదున్ను రక్తచందనం పేళ్లు। తిలపర్ణి అ

కారాంత స్త్రీలింగం। నకారాంత పుల్లింగమున్ను। జాతీకోశం। జా

తికోశం। జాతిఫలం। యీ జాజికాయ పేళ్లు। కర్పూరాదులున్ను అగరు

న్ను కస్తూరిన్ని తక్కోలపుష్పమున్న కలిసిన ద్రవం బను పేరు। యక్షకర్ద

ము అనబడును। గాత్రానులేపనీ। వర్తిః॥ యీ సుగంధవస్తువులుంగలిగిన

మును పలుచని పేరు। విలేపనం। పర్ణకం। యీ గంధము మెదిచె

న ద్రవం బహు పేరు। విలేపనం। వర్ణకం। యీ గంధవతి పేళ్లు। భ్రా

న పూంతకం పేళ్లు। చూర్ణః। వాసనయోగః। యీ గంధవతి పేళ్లు। గంధవలాలాదులవా

వితం। వాసితం। యీ వాసించిన వస్త్రంపుతలం పేళ్లు। గంధవలాలాదులవా

తను వస్త్రతాంబూలాదులు వాసించుటకు పేరు। అధివాసనం అనబ

డునం। మాల్యం। మాలా। స్రక్। జకారాంత స్త్రీలింగం। యీ మూడుం

రస్పందవి। ఘాలువంటితుంపేరు। గర్భకం। యీ శబ్దం తలవెంట్రుకలలోపల

దుముకున్న పూలదండకుపేరు। ప్రభ్రష్టకం। శిగను వేలాడే దండకుపేరు

లలామకం। నొసలపరియంత ముదరికి వచ్చిన దండకు పేరు। ప్రాలం

బం। మెడనుండి చక్కగానురొమ్మున వేలాడే దండ పేరు। వైకక్ష్యకం। యీ

శబ్దం రొమ్మున వుండే జంధ్యం వలెనే వేలాడే దండ పేరు। ఆపీడః। శేఖరః

యీ శిఖను జుట్టుకున్న దండకు పేరు। రచనా। పరిస్పందః। యీ వం

మనుష్యవర్గ

౧౯౫ తరికాం పత్రాదులు యుంత్ర నిర్మాణానకుం పేరు। ఆత్మశేఖరః నిండుకాటుకుంబు
మకుం పేరు। ఆ ప్రధానం। అపబహాసం। యిా౨ తలుగడ పేళ్లు। శయ్యాం
శయనీయ్యం। శయనం। యిా౩ పరుపు పేళ్లు। మంచకః పర్యంకః పల్యం
కః ఖట్వా। యిా౪ మంచం పేళ్లు। గేందుకః। కందుకః। యిా౨ పుష్పవంతు
పేళ్లు। దీపః ప్రదీపః। యిా౨ దీపము పేళ్లు। పీఠం। ఆసనం। యిా౨ పీఠ
పేళ్లు। సముద్గకః। సంపుటకః। యిా౨ భరణి కరాపంపెముదలయిన వా
టికి పేళ్లు। ప్రతిగ్రహాః పతద్గ్రహాః యిా౨ పడిగె పేళ్లు। ప్రసాధనీ। కంకతి
కా। యిా౨ దువ్వెన పేళ్లు। పిష్టాతః పటవాసకః కోకలు వాసించే
పరిమళద్రవ్యం పేళ్లు। దర్పణః ముకురః। ఆదర్శః। యిా౩ అద్దం
పేళ్లు। వ్యజనం। తాలవృంతకం। యిా౨ విసనకర్ర పేళ్లు। శ్లో--- శ్లో---

ఇతి మనుష్యవర్గః॥ --- - ౧ ౧ ౧౧ -- -- -- -- -- --

౧౯౬ సంతతిః। గోత్రం। జననం। కులం। అభిజనః। అన్వయః। వంశః। అన్వ
వాయః। సంతానః। యిా౯ వంశం పేళ్లు। వర్ణాః। యిా శబ్దం బ్రహ్మ
క్షత్రియ వైశ్య శూద్రులు పేళ్లు। బాహువర్ణ్యః। యిా శబ్దం నాలుగు జా
తులకు పేరు। రాజబీజీ రాజవంశ్యః। యిా౨ రాజవంశమందు

బుట్టిన వాని పేళ్లు। రాజబీజీ శబ్దం నకారాంతః పుల్లింగం। బీజ్యః।
కులసంభవః। యిా౨ యేదయినా సికకులమందు బుట్టిన వాని పేళ్లు। మ
హాకులః। యిా శబ్దం బ్రేష్ఠ్యాదిన్నిత్రా పాటిదిన్ని గల్గు కులీనం। ఆర్యః సభ్యః
సజ్జనః సాధుః। యిా౬ మంచికులమందు బుట్టిన వాని పేరు। బ్రహ్మ
చారీ। నకారాంతం। బ్రహ్మచారికి పేరు। ఆ బ్రహ్మచారి గాయత్రీ బ్ర
హ్మచారి అని సావిత్రీ ప్రాజాపత్య బ్రహ్మచారి అని నైష్ఠిక బ్రహ్మచారి అని
నైష్ఠిక బ్రహ్మచారి అని నాలుగు విధాలు। గృహీ। నకారాంతం। గృ
హస్థుకు పేళ్లు। ఆ గృహస్థు వాతార్ వృత్తిన్ని శాలీన వృత్తిన్ని యాయా
వరంతున్న ఘోరసన్యాసిన్ని అని నాలుగు విధాల వారు। వానప్రస్థః
వానప్రస్థుకు పేరు। ఆ వానప్రస్థుడు ఔదుంబరుడున్ను వైఖానసుడు
న్ను సంప్రక్షాళిన్ని ఫేనపులున్ను అని నాలుగు విధాలు। భిక్షుః। యిా
శబ్దం సన్యాసి పేరు। ఆ సన్యాసి కుటీచకుండున్ను బహూదకుండున్ను
హంసుడున్ను పరమహంసున్ను అని నాలుగు విధాలు। ఆశ్రమః। యిా
శబ్దం బ్రహ్మచర్యం మొదలయిన నాలుగింటికిన్ని పేరు। ద్విజాతిః
అగ్రజన్మా। నకారాంతం। భూదేవః। బాడబః। విప్రః। బ్రాహ్మణః। యిా
[illegible]ం వన్ను బ్రాహ్మణ పేళ్లు। షట్కర్మా। నకారాంతం। యజనయాజన
అధ్యయన అధ్యాపన దాన ప్రతిగ్రహాలనే షట్కర్మములు కలవా

బ్రహ్మవర్గః

స్త్రైణం ...ని పేరు। విద్వాన్ నకారాంతం। విపశ్చిత్ తకారాంతం। దోషజ్ఞః సన్
సకారాంతం। సుధీః। కోవిదః। బుధః। ధీరః। మనీషీ నకారాంతం। జ్ఞః। ప్రాజ్ఞః।
సంఖ్యావాన్ నకారాంతం। పండితః। కవిః। ధీమాన్ నకారాంతం। సూరిః। కృ
తీ నకారాంతం। కృష్టిః। లబ్ధవర్ణః। విచక్షణః। యీ 18 విద్వాంసుని పేళ్లు। దూ
రదర్శీ దీర్ఘదర్శీ। యీ రెండు నకారాంతాలు। యీ విశేషాలు పూర్వపాఠాప్రైన
అర్థాలను బుద్ధిచాతుర్యం చేవారికి పేరు। శ్రోత్రియః। ఛాందసః। యీ రెండు
వేదాధ్యయనం చేశేవాని పేళ్లు। ఉపాధ్యాయః। అధ్యాపకః। యీ రెండు వేదం
చదివించేవాని పేళ్లు। గర్భాధానాది మంత్రాది కర్మాలు జేశేవాని పేరు గురుః
అనబడును।

నిషేకాదీని కర్మాణి యః కరోతి యథావిధి।
సంభావయతి చాన్నేన స విప్రో గురురుచ్యతే

అని మంత్రమునంగా కల్పసూత్రాదులతో కూడిన వేదం। అధ్యయనం
చేయించి తదర్థం వాసిష్ఠాదిగా చెప్పేవాని పేరు। ఆచార్యః అని అనబడును।

ఉపనీయ తు యః శిష్యం వేదమధ్యాపయేద్ద్విజః।
సకల్పం సరహస్యం చ తమాచార్యం ప్రచక్షతే॥

అని। ఆదేష్టా। యీ శబ్దం ఋకారాంతం। యీ విధియజ్ఞకర్మలయం...

దేశం ఉపదేశం జేశే ఆ పేరు ఋక్షు పేరు। వ్రతీ యీ శబ్దం నకారాంతం। యష్టా
ఋ। యిది ఋకారాదిగా నున్న కాంద రెండు రు। యష్టా యీ శబ్దం ఋకా
రాంతం। యజమానః। యీ వయాంతం నున్న యజ్ఞం చేశేవాని పేళ్లు।
యీ శబ్దం సోమవంగల యజ్ఞం చేశేవాని పేళ్లు। ఇజ్యా
శీలః యాయజూకః। యీ శబ్దం మరి మరి యజ్ఞం చేశే స్వభావం గలవాని పే
ళ్లు। యజ్వా నకారాంతం। శాస్త్రప్రకారంగా యజ్ఞం చేశినవాని పేరు। స్థ
పతిః। యీ శబ్దం బృహస్పతి సవనం చేశినవాని పేరు। సోమపీథీ। యీ
శబ్దం నకారాంతం। సోమపాః। యీ శబ్దం ఆకారాంతం। యీ రెండు సో
మపానము చేశినవాని పేళ్లు। సర్వవేదాః సకారాంతం। యిది సర్వస్వ
మున దక్షిణగా గల విశ్వజిదాది యాగములు చేశినవాని పేళ్లు। అనూచానః
యీ శబ్దం సాంగమైన వేదమును అధ్యయనం గురువు వల్ల చేశినవా
నికి పేరు। సమావృత్తః వేదాధ్యయనానంతరం గృహస్థయ్యేవాం
గురువు వలన అనుజ్ఞ పుచ్చుకున్నవాని పేరు। సుత్వా। యీ శబ్దం యజ్ఞ
సంబంధమైన సోమాభిషవం చేశినవానికి పేరు। ఛాత్రః। అంతేవాసీ యీ
శబ్దం నకారాంతం। శిష్యః। యీ శిష్యునికి పేళ్లు। శైక్షాః। ప్రాథమక
ల్పికాః। యీ ప్రథమమందు వేదాధ్యయనం చేశినవాని పే
సబ్రహ్మచారి నకారాంతం। వాక్యగురువు వద్దనే వాక్య వేదమును అ

ష్వయనం చేశే కారకం వాక్య త్రుతమంసే ఆచరించే వాని పేరు। సతీర్థ్యాః

వెక్కగురుః పునద్దనే వేదమెంశాని మంరివఖ్యతే కాౘ। వధి వే వానిపేరు। అ

గ్నిచితే। తకారాంతం। అగ్నిచయనం చేశిన వానికి పేరు। వితి వస్తే। ఇ

తిహాం। యీ అపాం పర్యంవాత నైన ఉపదేశం శేస్లు। ఇతిహాశబ్దం

అవ్యయం। ఉపజ్ఞా। ఉపదేశం లేకనే వాని కజ్ఞానం నతేను। తనం

తమనే ప్రధమము దుబుట్టిన। జ్ఞానంపేరు। ఉపత్రమంః। యుదియా

ప్రారంభము గాశిద్ధింపును నిజాయమెంరిగ। ఆరంభింపుటకుం పేరు

యజ్ఞః। సవః। అధ్వరం। యాగః। సప్తతంతుః। మఖః। క్రతుః। యా

యెంతు సృయజ్ఞం పేళ్లు। పాఠః వేదపాఠమం నహోమః। హవనము

న్ని। అతిథీనాం సపర్యా। అతిథి పూజానున్న తర్పణాం పితృతర్ప

ణ ముస్న బలిః। భూతబలి। న్నియి అయిదున్ను యీ పంచమహా

యజ్ఞాః। యీ అయిదు వరసనే। వేదపాఠముం బ్రహ్మయజ్ఞ

మున్న హోమం వుం దేవ యజ్ఞ మున్ను అతిథి పూజా మనుష్యయ

జ్ఞ మున్ను పితృతర్పణాం పితృయజ్ఞ మున్ను భూతబలి భూత

యజ్ఞమున్ను అని అనబడును। సమజ్యా। పరిషత్। దశాంతాల

లింగం। గోష్ఠీ। సభా। సమితిః। సంసత్। దకారాంత స్త్రీలింగము। అ

స్థానే। ఆస్థానం। సదః। సకారాంతం। స్త్రీ పున్నపుంసకాలయందు వ

ర్తించును। యీ ౭ సభ పేళ్లు। ప్రాగ్వంశః। ఇ ఆ శబ్దం హవిర్గేహము

యజమాన శిష్యుల గృహానకంటే పూర్వభాగమందు యజమానసదస్సు

లు మొదలయిన వారికి నిర్మించిన గృహానకంపేరు। సదస్యాః। విధిద

శీనకారాంతం। యీ యజ్ఞమందు సర్వ్వే ఋత్విక్కులంరాశంద్రా

ఙ్మారం చేరు త్విక్కుల పేళ్లు। సభాసదః। సభాస్తారాః। సభ్యాః। సభాజనాః।

యీ నాలుగున్ను సభయందు వుండే వాళ్ల పేరు। అధ్వర్యుః। యీ శబ్దము

యజుర్వేదము నెరిగిన వాని పేరు। ఉద్గాతా। ఋకారాంతం। యీ శబ్దం

సామవేదము నెరిగిన వాని పేరు। హోతా। యీ శబ్దం। ఋకారాంతం

యీ శబ్దం ఋగ్వేదము నెరిగిన వాని పేరు। యజ్ఞకతః చేతర్థనాదం

లవాతు। వరింపదగిన ఆగ్నీధ్ర ఋత్విక్కులు మొదలయిన పదారుగురు ఋత్వి

క్కులున్ను యీ జతందున్ను అని అనబడును। ఋత్విక్ శబ్దం జకారాం

తం। ఆదిశబ్దం వాతనే। ప్రతి ప్రస్థాతమొదలయిన వారం చెప్పబ

డేరు। అందులోను। అధ్వర్యుర్ద్గాతృహోతలు। న్నబ్రహ్మను ప్రధా

నఋత్విక్కులున్న ప్రతి ప్రస్థానను। నేష్టానను। ఉన్నేతను న్ను। అధ్వర్యు

గణంవారు। ప్రస్తోతాను ప్రతిహర్తను। సుబ్రహ్మణ్యుడున్ను

ఉద్గాతృగణం వారు। మైత్రావరుణుడున్న అచ్ఛావాకుడున్న గ్రావస్తు

తున్న హోతృగణం వారు। బ్రాహ్మణాచ్ఛంసిన్ని ఆగ్నీధ్రుడున్న పో

బ్రహ్మవర్గ

గానున్న బ్రహ్మాగణాంవారంః వేదిః। యరాగార్థే త్రికతుస్సనం

గానుష్ఠురిత్రవింపబడినభూమికిపేరు। చత్వరం, స్థండిలం। యీ

అగ్నిత్రేతాస్థాపనార్థమై సంస్కరింపబడ్డస్థానంపేరు। చషాలః

యీశబ్దం యజ్ఞాపంబాసనం। కటియందువతిచెక్కినదారువుపేరు

యూపాగ్రంభాగమునకు యీశబ్దం యజ్ఞశాలవుంట్లున్నపురంగుగా చెట్లున గో

తవుందలఉండునదానిపేరు। తర్మ యీశబ్దం సకారాంతం। నపుం

సకలింగం। యింది యీపంక్తాననంపేరు। ఆవణిః। యీశబ్దం। అగ్ని

మథింపదగిన అడుగుకొయ్యపేరు। దక్షిణాగ్నిః గార్హపత్యః

ఆహవనీయః। యీమూడున్ను యజ్ఞమందలి అగ్నులపేళ్లు

యీఅగ్నులుమూడున్నవాక సారికె చేసితె త్రేతా అని అనబ

డనని। ప్రణీతః। యీశబ్దం మంత్రాదులవలన సంస్కరింపబడినఅ

గ్నిపేరు। సమూహ్యః। పరిచాయ్యః। ఉపచాయ్యః। యీమూడు యజ్ఞా

గ్నియందు ప్రయోగింపదగిన శబ్దాలు। గార్హపత్యాగ్నివల్లనుం

దక్షిణాగ్నియందు చెట్టు ప్రణయించిన అగ్నిపేరు। ఆనాయ్యః అని

అనబడును। అగ్నాయీ। స్వాహా। హుతభుక్ప్రియా। యీ

వాహ్నిపత్నిపేళ్లు। సామిధేనీ। ధాయ్యా। యీ అగ్ని ప్రజ్వ

లింపజేసెబుక్కులపేళ్లు। గాయత్రిమొదలుగాగల ఛందస్సుల

పైనరున్న ఛందః అనబడును। ఛందః శబ్దం సకారాంతనపుం

సకం। గాయత్రీఛందస్సుకు అక్షరాలు పాదమునకు గలిగినది।

విరాడ్వాక్య అక్షరములు ఆర్భటంగాగలపాదాలుగలది అష్టిష్ట

లయినఛందస్సులు। చరుః। అగ్నియందు వేల్వదగిన పక్వాన్నం పేరు

అవిన్ద్రాశాంగి పృష్ఠములయియున్నపాలతోను। పెరుగుతోను

నయినసబ్బున్నపేరు। ధవిత్రం। యాగమందు ప్రజ్వలింపజేసెకారణ

చర్మంచాతనాయంబడిన విసనకర్రపేరు। పృషదాజ్యం। పి। గుడ

గాడినసెతిపేరు। పరమాన్నం। పాయసం। యీ పాయసంపేళ్లు

హవ్యం। దేవయోగ్యమయిన అన్నంపేరు। కవ్యం। పితృయోగ్యమయి

నఅన్నముపేరు। స్రువంమొదలయినవిరుజ్ఞపాత్రలు। ధ్రువా। ఉప

భృత్। జుహూ। స్రుక్। చకారాంతం। యీనాలుగున్నస్రువవిశే

షాలు। యివిస్త్రీలింగాలు। స్రువశబ్దంఅయితే విశేషవిధివాకః ప్ర

స్త్రీలింగం। సక్। నకారాంతం। ఉపాకృతః। యజ్ఞమందు। అభిమంత్రిం

చి హింసింపబడ్డపశువుకుపేరు। పరంపరాకం। శసనం। ప్రోక్షణం

యీమూడున్నయజ్ఞమందు పశువు విశసనంపేళ్లు। ప్రమీతః। ఉప

సంపన్నః। ప్రోక్షితః। యీమూడున్నయజ్ఞార్థమై హింసింపబ

డ్డపశువులపేళ్లు। యీమూడున్నవాచ్యలింగాలు। విశేషం

బ్రహ్మవర్గ

గవితానం। అవిరంగాలెఅపువం। సాన్నాయ్యం। హావిః। యిరాఅపేరు

గుపాలుపెరుగులయినహావిస్సుపేళ్లు। సాన్నాయ్యమని హవిత్రాప్యం

గానా॰ రెండుపేరులు। హావిః శబ్దం సకారాంత నపుంసకం। అగ్ని

యందువేల్చుబడ్డహావిస్సుపేరు। వషట్కృతం అనబడును। దీక్షాం

తః। అవభృథః। యిూరెండు యజ్ఞాంతమందలి స్నానంపేళ్లు। యజ్ఞార్థ

నకు అర్హమయినవస్తువు యజ్ఞియం అనబడును। యం

త్రమందలి హోమదానాదిక్రియం పేరు। ఇష్టం అని అనబడును

త్రేతాగ్నికర్మ [illegible] హావనం త్రేతాయాం యత్ప్రహూయతే

అంతర్వేద్యాంచ యత్దానం ఇష్టం తదభిధీయతే

అని స్మృతి॥ ఖాతమునంగా చెరువులుబావులుమొదలయినసే

వి ఆదిశబ్దంవాత నుదేవాలయారామాదులు యివి పూర్తం అ

ని అనబడును।

పుష్కరిణ్యస్సభావాపి దేవతాయతనానిచ

ఆరామశ్చ విశేషేణ పూర్తం కర్మ వినిర్దిశేత్

అని స్మృతి। అమృతం యిరాశబ్దం యజ్ఞమందలి వేల్పగా మిగి

లిన ఆజ్యాదులకుపేరు। విఘసః। యిరాశబ్దం దేవతులకు అ

తిథులకు సమర్పించంగా మిగిలిన అన్నమునకుపేరు। త్యాగః। విహా

[illegible]

వివరాయిత్యాగః దానం। అత్సర్జనం। విసర్జనం। విశ్రాణనం। వితరణం। స్పర్శనం

నం। ప్రతిపాదనం। ప్రాదేశనం। నిర్వపణం। అపవర్జనం। అంహతిః। యితా

నంపేళ్లు। మృతులయినవారికి ఆబ్దికదినాలయందు చేసే పిండదానా

దులు ఔర్ధ్వదేహికం। అనబడును। పితృకులనుగూర్చి చేసే తర్పణాదు

లపేరు నివాపః అనబడును। శ్రాద్ధం యిూశబ్దం శాస్త్రోక్తమైన దేశకాలపా

త్రాదినియమంచేత పితృలనుగూర్చి చేసే బ్రాహ్మణాదుల భోజనానకు పే

రు। అన్వాహార్యం। మాసికం। యిూనెలనెలకు చేసే పిండపితృయజ్ఞంపేరు

పితృయజ్ఞంతుని వర్తన్తే విప్రవంత్రశ్చ యుత్తమాః

పిండాన్వాహార్యకశ్రాద్ధం కుర్యాన్మాసానుమాసికం

అనిమనువు। పగలుపదిహేనంపాళ్లు చేసి యెందు పాళ్లంపైగా నయినవిం

దావాలిపేరు। కుతపః అని అనబడును।

కుంఠంత్రగాపథిగోభ్రకా త్యైత్కనత్రూపతి త్సృణే

సకాలః కుతపోనామ శ్రాద్ధం తత్ర ప్రదియ్యతే

అని మనువు। పర్యేషణా। పరిష్టిః। అన్వేషణా। గవేషణా। యిూరన్నత్రాద్ధా

దులయందు బ్రాహ్మణ్య నివేతకు పేళ్లు। సనిః। అధ్యేషణా। యిూరిగు

రువు మొదలయిన ఘనులను సత్కారపూర్వకంగా నువాక త్రయిేవా

జనమందుని యిూరాగింపుటకుపేళ్లు। యాచ్ఞా। అభిశస్తిః। యాచనా। అ

ర్థనా। యిూనాలుగున్న అడుగుటపేళ్లు। మందరచష్టః బదేల అర్ఘ్యశబ్దం

బ్రహ్మవర్గ

మొదలు ఆగంతుశబ్దం వరియుంతవయిన శబ్దాలు అకారాంతములు

సంగాలయందు వర్తించును। అర్ఘ్యం। యీశబ్దం పూజార్థమయిన

జలం [illegible] అర్ఘ్యం। పాద్యం। పాదానకు అర్హమైన జలంపేరు। ఆతిథ్యం। ఆతిథ్యు

లకొరకం చేసె భక్ష్యమొదలయిన దానికి పేరు। ఆతిథేయం। అతిథులయం

దుకు మంచిదయిన అన్నపానాదిక్రియలకు పేరు। యీశబ్దం స్త్రీలింగమయిన

ప్పుడు ఆతిథేయీ అని వుండును। ఆవేశికః। ఆగంతుః। అతిథిః। పుల్లిం

గస్త్రీలింగములున్నగద్యం। ఆగంతురతిథిః ప్రోక్తో [illegible] అని త్రికాండశేష

ము। యీ మూడు అతిథిపేర్లు। పూజా। నమస్యా। అపచితిః। సపర్యా। అర్చా।

అర్హణా। యీ ఆరు పూజకు పేర్లు। వరివస్యా। శుశ్రూషా। పరిచర్యా। ఉపా

సనం। యీ నాలుగు శుశ్రూషపేర్లు। వ్రజ్యా। అటాట్యా। పర్యటనం। యీ

మూడు [illegible] తీర్థాలు మొదలు తిరుగుటకు పేర్లు। చర్యా। ఈర్యా।

యీ రెండు ధ్యానమౌనాది వ్రతాలయందుండుట [illegible] సన్మార్గ

వుండుటకు పేర్లు। సన్మార్గమందు వర్తించుటకు పేర్లు అని కొందరు

దురు। ఇర్యా అని స్త్రీ సర్వదిగా నున్నదని కొందరు చెప్పుదురు। ఉపస్పర్శః। ఆ

చమనం। యీ ఆచమనపేర్లు। మౌనం। అభాషణం। యీ వ్రతా

దులయందు మాట్లాడక వుండుటకు పేర్లు। ఆనుపూర్వీ। ఆవృత్

తరాదాంతం। వ్యత్యాసం। అనుక్రమః। పర్యాయః। [illegible]

[illegible]

యత్ర [illegible] పేర్లు। అతిపాతః। పర్యయః। ఉపాత్యయః। [illegible] క్రమం వద

ద్దప్పుదుకు పేర్లు। నియమం। యీశబ్దం శాస్త్రవిహితమైన నియమంపేర్లు। ఆ [illegible]

అపవాసాదిరూపమైనది పుణ్యకం అనబడును। ఉపవాసః। ఉపవాసము

నిఉపవాసంపేర్లు। వివేకః। యీశబ్దం ప్రత్యేకపుగుణములు తెలియ

రుగుటకు పేరు। బ్రహ్మవర్చసం। యీశబ్దం ఆచారము యిట్లను

అధ్యయనం ఇట్లున్న అతిశయంపేరు। బ్రహ్మాంజలిః। యీశబ్దం

వేదపాఠమందు [illegible] పేరు। బ్రహ్మబిందుః। యీశబ్దం వే

దపాఠమందు [illegible] పేరు। బ్రహ్మాసనం। యీశబ్దం ధ్యానయోగా

లయందు స్వస్తిపద్మాసనమొదలయిన ఆసనాలకు పేరు। కల్పః। విధిః।

యీ రెండున్ను [illegible] వైదికమైన విధిపేర్లు। ప్రతిపాదిత [illegible]

త అని [illegible] మొదల [illegible] విధిపేరు। ముఖ్యః

అనుకల్పః అనబడును। అని [illegible] అర్థమయిన

రాదులచేత చేయుమనే విధిపేరు అనుకల్పః అనబడును। ఉపాకరణం

యీశబ్దం [illegible] వేదం [illegible]

పేర్లు। పాదగ్రహణం। అభివాదనం। యీ రెండు [illegible]

[illegible] పేర్లు। భిక్షుః। పరివ్రాట్। [illegible] కర్మందీ। పారాశ

రీ। మస్కరీ। యీ [illegible] పేర్లు। త

బ్రహ్మవర్గ

౧౨౨ పస్వీ। నకారాంతం। తాపసః। పారికాంక్షీ। నకారాంతం। యీ౩ బ్ర
హ్మవర్చసాదికమైన తపస్సుగలవానిపేళ్లు। వాచంయమః। ము
నిః। ... వ్రతంగలవానికిపేళ్లు। దాంతః। యీశబ్దం తపఃక్లేశ
మును సహించినవానికి పేరు। వర్ణినః। బ్రహ్మచారీ। యీ౨ నకారాంతా
లు। బ్రహ్మచారికిపేళ్లు। ఋషయః। సత్యవచసః। యీ౨ ఋషులపేళ్లు। ఋ
షిశబ్దం ఋకారాది ... గద్దు। వివాహవిదగ్ధమతయే। ఋషయః
శ్రుబుద్ధా। అవిఘ్నాః కందు నప్రయోగము। సత్యవచశ్శబ్దం సకారాంతం
స్నాతకః। ఆప్లుతః। యీ౨ వేదాధ్యయనం చేసిన పైనకే ...
వరాన ... తీర్థస్నానాది వ్రతశీలులైన బ్రహ్మచారికి పేళ్లు।
యతీ యీశబ్దం నకారాంతం। యతిః। ఇకారాంతం। యీ౨ జితేం
౧౨౩ ద్రియులయినవానికిపేళ్లు। స్థండిలశాయీ। నకారాంతం। స్థాండిలః।
యీ౨ వ్రతవశాన దర్భశయనమందు పరుండేవానికిపేళ్లు। దృ
ఢతాగాః। రజస్తమోగుణంలు లేక కేవలసత్వగుణం గలవారికిపేరు
పవిత్రః। ప్రయతః। పూతః। యీ౩ పవిత్రములయిన పురుషులు మొ
దలయినవారికిపేళ్లు। పాషండాః। సర్వలింగినః। యీ౨ వేదబాహ్యులైన
సజాన్వైశాప్రాహితాదులకు పేళ్లు। ... బ్రహ్మవర్గది ప్రకమం

అమరవ్యాఖ్యానం ... ఆంధ్రవ్యాఖ్యానం ... - - ౭

దుపట్టేకొందు ... దగ్గు। కాంభోజః। యీశబ్దం వ్రతమందుపట్టేవె
దురుకోలకుపేరు। కమండలుః। కుండీ। యీ౨ కమండలముపేరులు।
బృసీ। వ్రతస్థులైన వారు కూర్చుండేదర్భలు ... ఆసనం పేరు।
బృసీ అనేది దంత్యసకారాంతం। వసాలతనే బృసీ మూంసీ అని దంత్యోష్ఠ్యా
లయందు। చంద్రగోమి। మూర్ధన్యాంతము ... గద్దు। గంగధరం ...
ష్ఠం బృషి అని వంద్యోపాధ్యాలయందు। ... అజినం। చర్మ
యీశబ్దం నకారాంతం। నపుంసకం। కృత్తిః। ఇకారాంత స్త్రీలింగం। యీ౩
మూడున్ను చర్మంపేళ్లు। భైక్షం। భిక్షాసమూహం పేరు। స్వాధ్యాయః। జ
పః। యీ౨ వేదాధ్యయనం పేళ్లు। సుత్యాభిషవః। సవనం। యీ౩ స్న
స్నానాన కుంస్నసోమలతదంచుటకు పేళ్లు। అఘమర్షణం। సర్వపాపనాశనమైన
పాలు ... జపించదగిన మంత్రం పేరు। దర్శః। పౌర్ణమాసః।
యీ౨ వరుసనే పక్షాంతాయి అయిన అమావాస్యయందున్ను పౌర్ణ
మియందు చేసే యాగాలకు పేళ్లు। శరీరమాత్రముచేతనే సాధనీ
యైనిత్యాలు అయిన స్నానసంధ్యాదులు యమః। అనబడును। శరీరం
కంటె భిన్నములయిన ... సాధ్యములయిన శౌచ
ఉపవాస సంతోష స్వాధ్యాయ ఈశ్వరప్రణిధానాదులు నియమః అనబడు
ను। ... ఇత ... భుజము ... జంధ్య

బ్రహ్మవర్గ

ము పేరు। అపవిత్రం అనబడును। యెడమచేయి యింతోడగబడి కుడి

భుజముమీదనుండే జంధ్యం ప్రాచీనావీతం అనబడును। మెడ పేరం

గా వేలాడే జంధ్యం పేరు। నివీతం అనబడును। ప్రేళ్ళకొనల యందుండే

వతుల సంబంధమైన తీర్థము వుండును। అందువనే దేవతాతర్పణము చె

య్యవలెననుట। రెండువిలుకొకిన త్రేళ్లన డుమ తీర్థం వంకాయం అనబడు

ను। అందువనే ఋషితర్పణం చెయ్యవలెననుట। బొట్నవేలి బుట్నవే

నాడుమ పిత్రుసమయిన తీర్థం వుండును। అందువనే పిత్రు తర్పణం

చెయ్యవలెననుట। బొట్నవేలి మూలంద్దేయను బ్రహ్మమయిన తీర్థం

వుండును। అందువనే బ్రహ్మతర్పణం చెయ్యవలెననుట। బ్రహ్మత్వం

యం బ్రహ్మత్వం। సాయుజ్యం। యీ మూడు బ్రహ్మలోకాలందు పొందుటకు పేళ్లు। యి

టువలెనె దేవత్వం। దేవత్వం। దేవసాయుజ్యం। యీ మూడు

ను దేవతలయందు కలుసుటకు పేళ్లు।

త్ర్యహం ప్రాతస్త్ర్యహం సాయం త్ర్యహం మద్యాదయాచితం

త్ర్యహం పరం చ నాశ్నీయాత్ కృచ్ఛ్రం సాంతపనం స్మృతం

అని అన్నారు గనుకే మూడు దినములు పగలే భోజనం చేసి మూడు

దినములు రాత్రే భోజనం చేసి మూడు దినాలు అడుగ వచ్చిన పదా

అమరపదం ౫ కు అద్రివాళీ నవసంగ్రహం ౧ —— 2

ర్థం భోజనం చేసి మూడు దినాలు కేవలం ఉపవాసం ఉన్నందే కృచ్ఛ్రం పేరు

సాంతపనం అనబడును। అది మొదలయిన వ్రతాలు ప్రాయశ్చిత్తాలకి

వి త్రతాలు కృచ్ఛ్రం అని అనబడును। ప్రాయశ్చిత్తం యీ శబ్దం సర్వసంగపరిత్యా

గం చేస్తే ప్రాణాలకి గతిరి యింత ముకున్న అవారం తీసుకుంటకు పేళ్లు। ప్రాయః

అనే దిక్కకారాంత నపుంసకమనే అమరాంగానం। మువరం ఇనే వృధమనాత్మ

ఋం। ప్రాపదేశనేకుంటి విభూరాద అనెగలు పంకమందు। అకారాంతప్రయో

గము। విరహోయీ శబ్దం నకారాంతః పుల్లింగం। నష్టాగ్నిః యీ అగ్ని

ష్టిపెళ్లి గార్హపత్యాగ్ని విడిచిన వానికి పేళ్లు। కుహానా యీ శబ్దం। అన్నకాంక్షనా

తనం పేరులవ్వానవృత్తి కారకు అసత్యమయిన భిక్షుం మార్గమయిన వుంచిన

డుంచుకు పేరు। వ్రాత్యః యీ శబ్దం ఉపనయనాది సంస్కారాలు లేనివానికి పే

రు। అనబ్ధ యెంబ నిరాకృతిః యీ వేదాధ్యయనం లేని వానికి పేరు। ధర్మధ్వ

జనకారాంతం। లింగవృత్తిః యీ అర్థంబో ధర్మ జటాది చిహ్నాలు ధరించుటు

ని అందుచాతనే బ్రతికే వానికే పేళ్లు। అవకీర్ణి నకారాంతం త్రిగమనాదుల

చాత నంసష్టమయిన వ్రతం గలవాని పేరు। అభినిర్ముక్తః అభ్యుదితః

యి మువరుసనే సూర్యాస్తమయకాలమందున్న సూర్యోదయకాలమం

దున్నని ప్రబోయె బ్రహ్మచారికి పేళ్లు పరివేత్తా యీ శబ్దం ఋకారాంతం

యిది తోడబుట్టిన అన్న పెండ్లి అడకముందే పెండ్లాడిన వానికి పేరు। పరి

విత్తిః పెండ్లి ఆడని తోడబుట్టిన అన్నకుం పేరు। పరివృత్తిః అనిపాఠం గద్యపి

పావానం। అపయశః। పరిణయః। ఉద్వాహః। ఉపయామః। పాణిపీ

బ్రహ్మవర్గ

నం। యీ ఆరున్ను పెండ్లి పేళ్లు। వ్యవాయః। గ్రామ్యధర్మః। మైథునం। నిధువనం

రతం। యీ అయిదున్ను స్త్రీసంగమం పేళ్లు। త్రివర్గః। ధర్మకామార్థాలకు మూ

డింటికి పేరు। చతుర్వర్గః। యీ శబ్దం ధర్మార్థకామమోక్షాలకు పేళ్లు। యివి

నాలుగున్ను తుర్య బలాలు యితేను। చతుర్భద్రం అనబడును। జన్యాః। ౨

యీ శబ్దం పెండ్లికొడుకు చెలికానికి పేరు। - - - - - -

ఇతి బ్రహ్మవర్గః॥ - - - - - - - - - - - -

వు

౧౯౨

మూర్ధాభిషిక్తః। రాజన్యః। బాహుజః। క్షత్రియః। విరాట్। యీ శబ్దం జ

కారాంతం। యీ అయిదున్ను క్షత్రియుని పేళ్లు। మూర్ధాభిషిక్త శబ్దం ప

ట్టాభిషిక్తుడుగాకున్నాను వంశమందు బుట్టిన క్షత్రియుని పేరు। బ్రహ్మ

బాహువులయందు బుట్టిన వాని వంశమందున వాడున్ను బాహుజుడ

నిపించుకొన్నట్టైనను। రాజా నకారాంతం। రాట్ జకారాంతం। పార్థివః।

క్ష్మాభృత్। తకారాంతం। నృపః। భూపః। మహీక్షిత్। తకారాంతం। యీ

ఒన్నూ జనులనున్ను భూమిని రక్షించే క్షత్రియుని పేళ్లు। క్షత్రియుడుగా

కున్నా ఆ ప్రయోజనము చేసే వానికిన్ని పేరు। అధీశ్వరః। యీ శబ్దం తన ప్రా

మిమర్తులా రాజులకాంత ప్రముక్షించుకునే రాజు పేరు। చక్రవర్తీ। నకారాం

తం। సార్వభౌమః। యీ సమస్తమయిన భూమిన్నియేలే రాజు పేళ్లు। ౨

అమరకోశ ఆంధ్ర వ్యాఖ్య సంక్షత్రియవ - - - ౨

యిన్నొక్క జాతుని కంటె అన్యుడైనంత భూమిని యేలేవాడు మండలేశ్వరః। అని

అనబడును। రాజసూయయాగం చేసిన వాడున్ను సామంతులకు అధిపతి యయినంత

మంచిన సమ్రాట్ రాజసూయ భూమిని యేలేవాడు యీ ద క్షింత మయిన వ

ఖులను జయించిన వాడై తిరిగే వాడున్ను ప్రత్యేకం సమ్రాట్టులని కించుకొండురు

ని కొందరండురు। యీ మూడు లక్షణాలుగల వాడే సమ్రాట్టని కొందరండు

రు। సమ్రాట్ శబ్దం జకారాంత పుల్లింగం। రాజకం। జనులనున్న భూమిన్ని యే

లే రాజుల యొక్క సమూహం పేరు। రాజన్యకం। క్షత్రియ జాతి యొక్క స

వక

౧౮౩

మూహం పేరు। మంత్రీ। ధీసచివః। అమాత్యః। యీ మూడున్న కార్యములో చనచే

సే ప్రధాని పేరు। ఆ రాజుని కంటె అన్యులైన చిల్లర సనులయందు వుండే ప్రధా

నుల పేరు కర్మసచివాః। అనబడును। మహామాత్రాః। ప్రధానాః। యీ అక్షర

ష్టంగా కమ్మ వరాధికారులయి వుండే ధారలకు పేళ్లు। ప్రధానశబ్దం రాపబే

దాన నపుంసకలింగం। పుల్లింగమున్నగద్దు। మహామాత్ర ప్రధానస్యాత్ అని పుం

స్కాండయందు వాపాలితుడు। పురోధాః। సకారాంతం। పురోహితః। యీ

పురోహితుని పేళ్లు। ప్రాడ్వివాకః। అక్షదర్శకః। యీ ద్వయంనసనం చె ప్పిన వాని

పేళ్లు। ప్రతీహారః। ద్వారపాలః। ద్వాస్థః। ద్వాస్థితదర్శకః। యీ నాలుగు

వాకిలి కావలివాని పేళ్లు। ద్వాస్థ్ యొక్క దర్శకః। అని వాకపేరుగా కొందరు చెప్పు

దురు। రెండుగా కొందరందురు। రక్షివర్గః। అనీకస్థః। యీ రెండున్ను రక్షకుల

పేళ్లు। అధ్యక్షః। అధికృతః। యీ రెండున్ను స్వామి సేవయందు నియుక్తులైన అధికారుల

క్షత్త్రియవర్గ

యినవాని పేళ్లు। స్థాయుకః। యీ శబ్దంబు ఒక గ్రామమునకు అధికారి అయినవా

ని పేరు। గోపః। అనేక గ్రామాలకు అధికారి అయినవాని పేరు। భౌగికః। బంగా

రానకు అధికారి అయినవాని పేరు। రూపాధ్యక్షః। నైష్కికః। యీ రెండ్లున్ను సా

లకు అధికారి అయినవాని పేళ్లు। అంతర్వంశికః। అంతఃపురాధికారి పేరు।

సౌవిదల్లాః। కంచుకి నకారాంతం। స్థాపత్యాః। సౌవిదాః। యీ నాలుగు

అంతఃపుర కావలికాండ్లకు పేళ్లు। షండః। వర్షవరః। యీ రెండ్లు పేళ్లు

సేవకార్థః అర్థనం। నకారాంతం। అనుజీవినం। నకారాంతం। యీ మూడున్ను చన

వాని పేళ్లు। తన దేశమును కంటె ఆవల దేశమందుండే రాజు పేరు శత్రుః। అ

నబడును। ఆ శత్రువు దేశమునకంటె ఆవలనుండే రాజు పేరు। మిత్రః। అన

బడును। ఆ మిత్రుని దేశమునకంటె ఆవలనుండే రాజు పేరు। ఉదాసీనః। అని

అనబడును। వాని దిక్కుగా గెలుపు విజయేచ్ఛ రాజును వెనకనుండి బాధించే రా

జు పేరు। పార్ష్ణిగ్రాహః। అనబడును। రిపుః। వైరి। నకారాంతం। సపత్నః।

అరిః। ద్విషత్। తకారాంతం। ద్వేషణః। దుర్హృత్। దకారాంతం। ద్విట్। షకా

రాంతం। విపక్షః। అహితః। అమిత్రః। దస్యుః। శాత్రవః। శత్రుః। అభియా

తిః। ఇకారాంతం। ద్వేష్యః। యీ పదియారవృష్యః। అని రత్నకోశమందు। అభిఘా

తి అనికాండరందురు। అప్పుడున్ను ఇకారాంతమే। అభిగాతి అనే పాఠం గద్దున

కారాంతం। పరః। అరాతిః। ప్రత్యర్థి। పరిపంథి। యీ నకారాంతాలు

క్షత్రియవర్గము। అంధ్రవాఖ్యాసంతం। --- ౨

యీ రెండ్లున్ను శత్రువు పేళ్లు। స్నిగ్ధః। వయస్యః। సవయాః। యీ సమాన వయి

కాని పేళ్లు। మిత్రం। సఖా। యీ శబ్దంబు ఇకారాంతం। సుహృత్। దకారాంతం।

స్నేహితునికి

యీ మూడున్ను స్వభావ సమితికాని పేళ్లు। సఖ్యం। సాప్తపదీనం। యీ రెండ్లు

స్నేహితుని పేళ్లు। అనురోధః। అనువర్తనం। యీ రెండున్ను అనుకూలించుటకు పేళ్లు।

యథార్హవర్ణః। ప్రణిధిః। అపసర్పః। చరః। స్పశః। చారః। గూఢపురుషః।

యీ ఏడున్ను వేగులవాని పేళ్లు। ఆప్తః। ప్రత్యయితః। యీ రెండ్లు నమ్మదగినవాని పేళ్లు

మూడు కాలాలయందు వర్తించువాని। సాంవత్సరః। జ్యౌతిషికః। దైవజ్ఞః।

గణకః। మౌహూర్తికః। మౌహూర్తః। జ్ఞాని। నకారాంతం। కార్తాంతి

కః। యీ తొమ్మిదిన్ని పేళ్లు। తాంత్రికః। జ్ఞాతసిద్ధాంతః। యీ రెండ్లైనా

సొక సిద్ధాంతము నందెరిగినవాని పేళ్లు। సత్రీ। గృహపతిః। యీ రెండ్లున్ను

దానం చేసేవాని పేళ్లు। లిపికారః। అక్షరచణః। అక్షరచుంచుః। లేఖకః। యీ

నాలుగు లేఖకుని పేళ్లు। లిపిః। లిబిః। యీ పుస్తకాలయందు వ్రాయంబ

డ్డ అక్షర సంస్థానానకు పేళ్లు। లిఖితాక్షర సంస్థానే అనే పాఠం చెప్పితి

లిఖితములున్న అక్షర సంస్థానమనే రెండు పేళ్లు గాజే సుకంని నాలుగున్ను

లిపి పేళ్లే అని కాండరందురు। సందేశహారః। దూతః। యీ రెండు దూత పేళ్లు

దూత్యం। దూత అవుటకున్ను దూత చేసే పనికిన్ని పేరు। అధ్వనీనః। అధ్వ

గః। అధ్వన్యః। పాంథః। పథికః। యీ అయిదు తెరువరి పేళ్లు। స్వామి। అమాత్య

సుహృత్। కోశః। రాష్ట్రః। దుర్గం। బలం। యీ రాజ్యసప్తాంగాలనబడు

క్షత్రియ వర్గ

ను। యీరాజ్యసప్తాంగాలున్న పట్టణమందుండే పలువస్తైదవారు సప్త

ప్రకృతి: అనబడును। స్వామి అనంగా రాజు। అమాత్య: అనంగా మంత్రి।

సుహృత్ అనంగా చెలికాడు। కోశమనంగా భండారం। దేశమంతో

గూడి నపట్నం। రాష్ట్రం। పర్వతోక ప్రాకారాదుల చేత విశేషంగాని

విదుర్గం। బలమనంగా సేనా। సంధి। విగ్రహః। యానం। ఆసనం। ద్వై

ధం। ఆశ్రయం। యీ ఆరున్నూ షడ్గుణా: అనబడును। సంధి అనంగా శత్రు

వులతో పొత్తు పెట్టుట। అది మూడు విధాలు। ధనమిచ్చి సంధి చేసుకొను

టాను। భూమి యిచ్చి సంధి చేసుకొనుటాను। భయపెట్టి సంధి చేసు

కొనుటానున్ను। విగ్రహమనంగా యుద్ధం చేసుట। అది రెండు విధా

లు। దండెత్తి వచ్చెనని కమ్మలంపి యుద్ధం చేసుటాను। ముచ్చి విపోటంతో

టు యుద్ధం చేసుటానున్ను। తనకుం బలంగలప్పుడే కాని। శత్రువున

కు ఆపదగలప్పుడే కాని దండుగదలిపోవుట యానం అనబడును

ఆ యానం నాలుగు విధాలు। విగృహ్యయానమున్ను సంధాయయా

నమున్ను సంభూయయానమున్ను ప్రసంగయానమున్ను। అని। విగృ

హ్యయానమనంగా పరుస్నిప్పం పాబిలించవలెనని విరోధంచేత

గదలిపోవుట। సంధాయయానమనంగా తిరుగబడిన వాని చాతర్థ

నపుంగా దుర్గంగాని తీసుకుని వాన్ని వశం చేసుకుని సేనతో కదలి

విపోవుట। సంభూయయానమనంగా తనకుం సాధ్యుడయిన శత్రు

వు మీద తనకు సరిపోయిన వారిని కలుపుకొని కదలిపోవుట। ప్రసంగ

యానమనంగా ఒకని మీద దండెత్తి పొయ్యేనని మరివొకని మీద కద

లిపోవుట। శత్రువున్న తానున్న వారికి వారికి సాధ్యులుగాక తమతమ సేన

ల బలుకవ ఎదుపుట ఆసనమని అనబడును। అది స్వవిగృహ్య సంధీరాపాననా

లుగు విధాలు। శత్రువుతో కలహించి దుర్గాలు బలుసుకొనుట విగృహ్యాసన

ము। తనకు సమమయిన వాళ్ళ సహాయం తెచ్చి వేరుగాక బలపుకొనివుం

డుట సంధాయాసనము। శత్రువున్న తానున్న తనగతి బలిమి। చేసుకుని వుండే

ది సంభూయాసనము। తానుయుప్పుండు ఫ్లందే స్థలం విడిచి పగలేని స్థలమందు

పోయి వ్యాభాసమ్మండుట ప్రసంగాసనము। బలవంతుడై యుద్ధం శత్రు

వులకు వారిని ఎరుగకుండా సెనెకరిపించి మాటలాడుట ద్వైధము - -

బలవతా ద్విః ష్వతో స్మద్వైధాభావ్యానం నమం పేయం!

ద్వైధీభావేన వర్తేత కాకాక్షివదలక్షిత:।

అని। శక్తి చాత బలవంతుణ్ని ఆశ్రయించుట ఆశ్రయము। ప్రభావము

వల్లనున్న ఉత్సాహము వలనను మంత్రము వలననున్న బుట్టిన వియా

౩ శక్తులనబడును। అందులోను భండారం వలననున్న దండోపాయము

వలనున్న వచ్చిన బలము ప్రభావశక్తి। అధికమయిన పరాక్రమం గలుగుట

ఉత్సాహ శక్తి। సంధి విగ్రహాదులున్న సామాదులున్న యుపాయాంశము

క్షత్రియవర్గ

గా। ప్రయోగాంగమే వైరికే మంత్రశక్తిః। త్రయః క్షయః స్థానం వృద్ధిః। యీ మూడు

త్రివేదులకు త్రివర్గః అనబడును। యితరులకు ధర్మార్థకామాలు త్రి

వర్గః। శత్రువాడు పరాధిక్యం వల్లనం। తనకు వచ్చిన అపజయం క్షయము

వసు తనకు అపజయం వల్లను। పరునికి వచ్చిన అపజయం వృద్ధి। యీ రెంటి

యొక్క సామ్యము స్థానము। --

పరక్షయో హ్యనునే తుః క్షయేతా వృద్ధి విపర్యయే

తుల్యక్షయవ్యయే స్థానం కర్మణః సుక్ష్మయం మహాత్మనః

అని..

కృషిర్వణిక్పథో దుర్గం సేతుః కుంజరబంధనం

ఖన్యాకరవనాదానం శూన్యానాం చ నివేశనం

అనే యీ అష్టవర్గాలయొక్క అపచయోపచయము సామ్యాలవల్లనే

త్రివర్గాది వర్గము అన్నకలుగును। భండారము వలననున్న దండో

పాయము వలన బలము అన్నకలిగిన తేజస్సు పేర్లు। ప్రతాపః। ప్రభావః। యీ

రెండ్లుగా అనబడును। సాంత్వనకారాంతం। నపుంసకం। దానం। భేదః। దం

డః। యీ నాలుగున్నూ ఉపాయాలు అనబడును। అనుకూలముగా మాటలా

డుట సామమను। అది నాలుగు విధాలు। పరస్పరోపకారము అపకా

రము చేయక సంబంధము అయిన వాన్ని స్తోత్రము చేసి అనుకూలము చేసుకొ

నబోనున్న కుట్టరికము తెలుపుకొనబోనున్న నీవాడనే నని మంచి

మాటలాడుటానున్న। యిచ్చుపుచ్చుకొనము అది పంచవిధాలు। అనుపత్తి

కానుక యిచ్చుటానున్న। దాచ పెట్టిన వాటు పెట్టిన సొమ్ము యిరగతించేనం

యుగగ చెప్పుటానున్న। యింకా తనయొద్దనము తీసుకొంటేనం। అందు

కు అనంతరాలలో సంతోషించుటానున్న। అపూర్వవస్తువులు యిచ్చుటా

సున్న। ఆ పుట్టి సొచ్చిన వాన్ని అప్పుడే వర్ణిపూనున్న॥ - ॥ యిష్టరు శత్రు

వులు యుక్తి పొస్తానని వాటన్ని పొత్తుట భేదము। అది మూడు విధాలు। వారిలో

వారిని స్నేహము చెరుచుటానున్న కాష్టాడే పన్లు చేసుటానున్న అశక్తత యి

నవాళ్ళ అదలించి పరునితో బాయ చేసుటానున్న

స్నేహరాగాపనయనం సంఘర్షోత్పాదనం తథా

సంతర్జనం చ భేదజ్ఞైర్భేదస్తు త్రివిధః స్మృతః

అని సూచించు బడుదండము। అదిన్ని మూడు విధాలు। వధానున్న అర్థహ

రణామున్న పరిక్లేశమున్న। వధార్థహరణం చైవ పరిక్లేశ ఇతి త్రిధా। అనె

సామం దానం చ భేదం చ దండం చేతి చతుష్టయం

మాయోపేక్షేంద్రజాలం చ సప్తోపాయాః ప్రకీర్తితాః

అని కొందరు సూత్రాన సప్తోపాయాలు కలిగినగాని మాయాను

పేక్షానం భేదమంత్రభావాలుగను [illegible] ఇంద్రజాలము దండో

పాయమందు అంతర్భూతము గనుక యిన్ని వేరే చెప్పబడవాయెను।

యీ సామాదులకే ప్రత్యేకం పరియాలు చెప్పుచున్నారు। సామం సం। ద

మః। దండః। యీ దండోపాయము పేర్లు। సామ। నపుంసకం। సాంత్వం

క్షత్త్రియ వర్గ

యీ ౫ సామోపాయముపేళ్లు। భేదః। ఉపజాపః। యీ ౨ భేదోపా
యపేళ్లు। ఉపధా। యితౌ శబ్దం ధర్మార్థకామభయాలచేతను ప్రధానులు మొ
దలయిన పరిజనుల రాజు పరీక్షించుటపేరు। మొదటచెప్పబడే అనేక
త్త్రిషు। వివిక్త విజనచ్ఛన్న నిశ్శలాక శబ్దాలు। ౪ న్ను మూడు లింగాలయందు
వర్తించును। యిద్దరు ఆడుకునే యేకాంతంపేరు। రహః ఉపాంశు అనబడు
ను। వివిక్తః। విజనః। ఛన్నః। నిశ్శలాకః। రహస్ సకారాంత నపుంసకం। రహ
శ్శ। ఉపాంశు యీ ౨ అలింగే అనంగాను అవ్యయాలనుట। యీ ౬ న్ను
జనసంచారములేక యేకాంతానను అర్హమయిన స్థలంపేళ్లు। రహ
స్యం। యేకాంతానను చెప్పే సమాచుపేరు। యిది మూడు లింగాలయం
దు వర్తించును। విస్రంభః। విశ్వాసః। యీ ౨ విశ్వాసంపేళ్లు। భ్రేషః। తన
కు ఉచితమయిన ధర్మం వల్లవరించుపేరు। ౧ భ్రేషః। న్యాయః। కల్పః।
దేశరూపం। సమంజసం। యీ ౫ యిదు తనకు ఉచితమైన ధర్మం వ
ల్లి సంచలించకుండుటపేళ్లు। యుక్తం। ఔపయికం। లభ్యం। భజమానం
అభినీతం। న్యాయ్యం। యీ ౬ ఆరు తగిన దానికి పేళ్లు। యీ ఆరు శబ్దాలు
మూడు లింగాలయందు వర్తించును। సంప్రధారణా। యీ శబ్దం యు
క్తాయుక్తాలయందు యిదే యుక్తమని సమర్థించుటకు పేరు। అవవా
దః। నిదేశః। శాసనం। శిష్టిః। ఆజ్ఞా। యీ ౬ ఆజ్ఞపేళ్లు। సంస్థా। మర్యాదా
ధారణా। స్థితిః। యీ ౪ మరియాదపేళ్లు। ఆగః। సకారాంత నపుంసకం

[illegible] ---- ౫

అపరాధః। మంతుః। యీ ౩ అపరాధంపేళ్లు। ఉద్దానం। బంధనం। యీ ౨
కట్టివేయుటపేళ్లు। ద్విపాద్యః। ఉచితమయిన దానికంటె ద్విగుణంగా దండం
గట్టాతగినపేళ్లు। భాగధేయః। కరః। బలిః। యీ మూడు రాజులకు పెట్టత
గిన అప్పనంపేళ్లు। ఘట్టమునంగా సుంకరకట్టే ఆది శబ్దం వాని యొక్క మొదట్లో
న అనుపూర్ఫులు మొదలయిన దిక్కున రాజుకుయియ్యదగిన ద్రవ్యముపేరు। శు
ల్కః అనబడును। ప్రాభృతం। ప్రదేశనం। యీ ౨ రాజుకు పంపేకానుకపేళ్లు। ఉపా
యనం। ఉపగ్రాహ్యం। ఉపహారః। ఉపదా। యీ నాలుగు రాజును పెంటగగన
వచ్చే వస్తుకానుకపేళ్లు। ప్రాభృత శబ్దం మొదలు ఆరున్న రాజునుపొ
డగనవచ్చేపప్పుడు తెచ్చేకానుక పేళ్లే అని కొందరందురు। సుదా యుక్తః। వా
రణం। యీ ౩ అల్లునికిన్ని ఆడపడుచుకున్ను వివాహాద్యుత్సవాలయందు
యిచ్చే అరణంపేళ్లు। తత్కాలః। తదాత్వం। యీ ౨ వర్తమానకాలంపేళ్లు। ఉ
దర్కః। రాగలకాలముపేరు। సాంద్రృష్టికం। యీ శబ్దం తత్కాలిక ఫలంపేరు
ఉదర్కః। ముందరవచ్చే ఫలంపేరు। అదృష్టం। అగ్నిజలాదులవల్ల వచ్చిన భ
యంపేరు। దృష్టం స్వబలపరబలాలవలనను వచ్చిన భయంపేరు। ఆపా
భయం। రాజులకు తమ పక్షంవలన వచ్చిన భయంపేరు। పత్రు శబ్దం వాతను
నిజాదులయిన యెదు పక్షాలవారు చెప్పబడ్డేరు। - - - - - - -

[illegible]

క్షత్రియవర్గ

సంబంధిజః శార్యసముద్భవశ్చ

భృత్యో గృహోత్థో పి ధ్రోపచార్యైః

పుత్రోంబుధా సప్తవిధం బలం తే

అనిశిజపంపంగా మౌలబలము। మిత్రబలం మైత్రం। ఆశ్రయించిన

బలము సవరాశ్రితము। సంబంధిజులు తల్లిదండ్రి దిక్కువారు। కార్యసము

ద్భవులు పరస్పరాపహితం చాతవచ్చినవారు। భృత్యుడు జీతగాడు।

ఉపచారాల చాత వశంగా చేసుకోబడ్డవాడు ఉపచారగ్రాహితుడు।

యిాం గురుణ్ణి స్వపత్నిమంనబడును। త్రితియా। అధికారః। యిా

అధికారం పేళ్లు। చామరం। ప్రకీర్ణకం। యిా వింజామర పేళ్లు। భ

౧౬౦ ద్రాసనం। రాజులు కూచుండే పీఠం పేరు। ఆపీఠం బంగారముది అయి

తేను సింహాసనము అని అనబడును। ఛత్రం। ఆతపత్రం। యిా రెం గొ

డుగ పేళ్లు। నృపలక్ష్మ। యిా శబ్దం సకారాంత నపుంసకం। యిది రాజుల

పట్టపు వంటి గొడుగు పేరు। భద్రకుంభః। పూర్ణకుంభః। యిా

రాజ దర్బారాల యందు బెట్టె పూర్ణకుంభం పేళ్లు। భృంగారః। క

నకాలుకా। యిా బంగారం గిండి పేళ్లు। నివేశః। శిబిరః। యిా

దండు వెళ్లిన దిక్కున బిడి మళ్లు పేళ్లు। సజ్జనం। ఉపరక్షణం। యిా

శిబిర రక్షణార్థం మై చుట్టు వేసిన వెలుగు మొదలయిన దాన్ని పేళ్లు

అమరకోశాంధ్రవ్యాఖ్యానం కాండ 2 వ - - -

హస్తి అశ్వ యేనుగలున్న। అశ్వగుర్రాలున్న। రథారథాలున్న పాదాతకాలు

బలము న్న యీ నాలుగు సేనాంగం అనబడును। దంతినకారాంతం। దంతావళః।

హస్తి నకారాంతం। ద్విరదః। మతంగజః। గజః। నాగః। కుంజరః। వారణః। క

రీ। యిా శబ్దం నకారాంతం। ఇభః। స్తంబెరంః। పద్మి నకారాంతం। యిారెండున్న

యేనుగ పేళ్లు। యూథనాథః। యూథపః। యిా యేనుగ గుంపులో ప్రధా

నమయిన యేనుగ పేళ్లు। మదోత్కటః। మదకలః। యిా క్రొత్తగా మదము దిగిన

యేనుగ పేళ్లు। కరిశాబకః। కలభః। యిా యేనుగ పిల్ల పేళ్లు। - - - -

పంచవర్షో గజో బాలః పోతస్తు దశవర్షకం

త్రింశద్వర్షస్తు కలభః విక్కా వింశతి వర్షకః

అనిగజ భేదాలు ప్రభిన్నః। గర్జితః। మత్తః। యిా మదం గారే యేనుగపే

ళ్లు। ఉద్వాంతః। నిర్మదః। యిా మదము విడిచిన యేనుగ పేళ్లు। హాస్తికం గ

జతా। యిా యేనుగ గమి పేళ్లు। కరిణీ। ధేనుకా। వశా। యిా మూడు ఆడ యేనుగ పే

౧౬౧ ళ్లు। ఆడు యేనుగ అనుట। గండః। కటః। యిా యేనుగ చెక్కుల పేళ్లు। మదః। దా

నం। యిా యేనుగ మదం పేళ్లు। వమధుః। యేనుగ తుండం తుంపురుల పేళ్లు

కుంభః। యేనుగ కుంభస్థలాల పేరు। విదుః। ఆ కుంభస్థలాల నడుము పేరు

అవగ్రహః। యేనుగ నొసలి పేరు। ఈషికా। యిా శబ్దం యేనుగ కనుగుడ్డు పేరు

దేహ్యూర్ధ్వ విన్నత్రా స్వతంత్ర్యము న్నత్రా స్వాదిన్ని దీర్ఘం మధ్యే ము న్న గజని కాం

దరరదురు। శరత్సమయ మిమరో వరాని షితం ద్విరదం। అనివాణ్యేభీవం

జనియుండను। ఫూలా వా శతంతో గూడా శ్లేష చెప్పినాడు గనుక వాచకమయిన

క్షత్రియవర్గ

ప్పుడు దీర్ఘమవుట్ను వెంపిస్తే మాస్త్రం వప్రారిచిప్పినాడుగనుక. ద్విరద్వర్ణంలో

సంగతడగంటుపేరు। కూశితా। యెనుగచెవిమొందవిపేరు. వాహ్వాస్తం। కంఠ

ప్రదేశాలకుదిగువదిక్కపేరు। ప్రతిమానం। యీశబ్దం ఆ వాహిత్వనానాం। పై

దిగువదిక్కుపేరు। ఆసనం। యేనుగవయిపుపేరు। పద్మకం। యేను। శ్వేతపువి

కలపేరు। పక్షభాగః। యేనుగఅభయపార్శ్వాదులకుపేరు। దంతభాగః। యేను

గవుందరిదిక్కుపేరు। గాత్రాః। యీశబ్దం యేనుగవుందరికాళ్లంపెందలుగా

గవుందరిభాగంపేళ్లు। అపరం। వెనకటికాళ్లుపెందలుంగాగలగనవెనక

టిభాగంపేళ్లు। తోత్రం। వైణుకం। యీవిరాగోలపేళ్లు। ఆలానం। యేనుగక

ట్టుగంభంపేరు। శృంఖలం। అందుకః। నిగళం। యీమూడు యేనుగనిగళంపేళ్లు। శృం

ఖలశబ్దం మూడులింగాలయందుంగద్దు। స్త్రీకయం వస్త్రబంధేపి। నిగళే శృంఖలా

త్రిషు। అనిరుద్రుడు। అంకుశః। సృణిః। యీరెండు అంకుశముపేళ్లు। దూష్యా

కక్ష్యా। వరత్రా। యీమూడు యేనుగనడుమకట్టేతోలుపొగతంపేళ్లు। వరాష్యా

వకారాదిన్నియుకారరహితంగానుకొందరుచెప్పుదురు। కక్ష్యా

అని విశ్వప్రకాశంలో సంన్నతాలలోచెప్పినాడుగనుక। కక్ష్యా అనియు

కారాంతాలలోనున్న అజయుడుచెప్పినాడుగనుక రెండున్నగద్దు

కల్పనా। సజ్జనా। రాజాలో వాహనోద్యమయిన। యేనుగకుశింగా

రించుటకుపేళ్లు। ప్రవేణీ। ఆస్తరణం। వర్ణః। పరిస్తోమః। కుథః। స్త్రీపు

ల్లింగాలయందుమవర్తించును। మూడులింగాలయందుగద్దుకొంద

రందురు। స్త్రీ ప్రవేణీ కుథస్త్రీపుం అని శాశ్వతుడు। యీఅయిదున్ను యేనుగ

మీందకరిచేరత్నకంబళిపేళ్లు। వీతం। యుద్ధానకుపనికిరాకఅనాగపై

నయేనుంగకుతంన్నగుఱ్ఱానకున్నపేళ్లు। వారి। గజబంధనం। యీఅయేను

గనుబట్టేతారకుసాధనమయినవాడుంమిందలయినవారికిపేళ్లు। ఘో

టకః। వీతిః। యీశబ్దం వకారాదిన్నివకారాదిన్నిగద్దు। పానైస్త్రిపెత్తిర

స్త్రైనా అనిరుద్రుడు। తురగః। తురంగః। అశ్వః। తురంగమః। వాజి నకారాంతం

వాహః। అర్వ నకారాంతం। గంధర్వః। హయః। సైంధవః। సప్తిః। యీపదిగుర్రంపే

ళ్లు। ఆజానేయాః। యీశబ్దం మంచికులమందు బుట్టినగుర్రాలపేరు। ఆజానేయ

శబ్దం దీర్ఘాదిః। అశ్వం కులీనం ఆజానేయం కిశోరకంబుధైతి అని నామమాలయం

దు। వినీతాః। యీశబ్దం దిద్దుగడచేతలెల్లమోచెగుర్రాలపేరు। వనాయుజాః। యీ

శబ్దం త్రాసాది పాదశకోశ నాయుజః అని ఉత్పలిని దీర్ఘాదిన్నిగద్దు। శ్వేతం కకారా

ఖ్యం వానాయుజం మపి పారశీకంతు। అని నామమాలయందు। పారశీకాః

కాంభోజాః బాహ్లికాః యీమూడు ఆయాదేశాలయందు బుట్టిన గుర్రా

లపేళ్లు। యయుః। యీశబ్దం। అశ్వమేధయాగానకు అర్హమయినగుర్రం

పేరు। జవనః। వేగమధికమయినగుర్రంపేరు। పృష్ఠ్యః। స్థౌరీ। నకారాంతం। ౨

యీమూడు మోపుమోచేగుర్రంపేళ్లు। కకః। తెల్లనిగుర్రముపేరు। రథ్యః। రథమందే

కెగుర్రముపేరు। కిశోరః। గుర్రముపిల్లపేరు। నావిరా। అశ్వా। బాడబా। యీ

మూడుగాడిదగుర్రంపేళ్లు। బాడబం। గాడిదగుర్రాలయొక్కమలానపేరు। అశ్వ

సంగుర్రంచాతవాకదినానపాదిగినతెరువుపేరు। ఆశ్వీనం ...

క్షత్రియవర్గః

నిరెండు జాతులు। కశ్యం। వాశబ్దం గుఱ్ఱం నకుమిశ పేరు। పోష్యా। స్రావ్యాం।
ఇగుఱ్ఱపు బికి లింత పేరు। నిగాళ్ళు గుఱ్ఱం మెడ దగ్గర పేరు। నిగాధమని న్నిపేం
గద్దు। అశ్వీయం। ఆశ్వం। యీరెండు గుఱ్ఱపు మూక పేళ్లు। ఆస్కందితం। ధౌరితకం। రే
చితం। వల్గితం। ప్లుతం। యీ ఐదు గుఱ్ఱాల యొక్క గతివిశేషాల పేళ్లు। యివి ధారాః॥ అ
నబడును। గాళ్లగతితో పరిముగా బరుగుటకుం పేరు రేచితం అనబడును। నిమ్నోన్న
తమై అతివేగముగాక అతిమందముగాక సమమయిన గతి పేరు। ఆస్కందితం
అనబడును। అంతకంట్టె అధికమయిన చతురమయిన గతి పేరు ధౌరితకం
అనబడును। వేగముచేత విడువబడినద్దై విరాదికితాళ్లంగ దలించుటకు పే
రు వల్గితం అనబడును। వేగాను అంత మేరాగాను సమంగా బోవుట ప్లు
తం అనబడును। ప్రోథం గుఱ్ఱం ముక్కు పేరు। కవికా। ఖలీనః। యీ కళ్లెం పేళ్లు
కవికా అనేది కొందరందురు। ఖలీన శబ్దము దీర్ఘము ద్వ్యము వయ గద్దు। ప్రాప్త
మధ్యముల పుల్గద్దు। స్యాచ్చైద్వే స్కంధదేశేః ఖరఖలీనకశా కర్ణ శాత్యం తము
క్లైః అని విశాఖదత్తుడు। శఫం। ఖురః। యీరెండు గుఱ్ఱపు గొరిశల పేళ్లు। పు
చ్ఛః। లూమ। యీ శబ్దం నకారాంతం। అకారాంతమని కొందరందురు।
లాంగూలం। వాలహస్తః। వాలధిః। యీ అయిదు గుఱ్ఱం మొదలయిం
నవాటి తోకకు పేళ్లు। వాలహస్త। వాలధి శబ్దాలు రెండు పేశయుక్త
మయిన తోకకు పేళ్లని కొందరందురు। త్రివాహ్యః। ఖురీతః। యీ భూ
మియందు పలు వారు బాల్లాకతి గుఱ్ఱం పేళ్లు। శతాంగః। స్యందనః। రథః।

యీ మూడుంతి శబ్దం గలిగి యుద్ధార్థమయిన తేరుం పేళ్లు। పుష్యరథః। బండికం
శబ్దం గలిగి క్రీడార్థమయిన రథం పేళ్లు। మహారథః। పుష్యరథం। భాంగి కుఱ్ఱం
పానస్యవా విరూఢః అని మాఘమందు నర్తృత్వంతో నవాడాను శైషు చెప్పినాడుగ
నుకే ప్రస్త్రే శబ్దం। నకారాంతం। కర్ణీరథః। ప్రవహణం। డయనం। యీ మూడు
అవరోధమైన రథం పాలం మొదలయిన వాటికి పేళ్లు। అనః। నకారాంత నపుం
సకలింగం। శకటః। పున్నపుంసకలింగాలయందు వర్తించును। యీ బండికి పె
ళ్లు। గంత్రీ। కంబలివాహ్యకం। యీ రెండు ఎద్దుల ఘానిపారే బండి పేళ్లు। శిబికా।
యాప్యయానం। యీ రెండు అందలం పేళ్లు। యాప్యయానమనిన్ని పాఠంగద్దు। దో
లా। ప్రేంఖా। యీ రెండు ఉయ్యాల పేళ్లు। ప్రేంఖా శబ్దము పుల్లింగమున్న గద్దు। దో
లాప్రేంఖాః పుమాన్ ప్రేంఖాశి స్త్రీశరద్ధిరో మాశి అని రత్నకోశమందు॥ ఆ
ది శబ్దం చేత మంచాదులున్నట్లో లాశబ్దవాచ్యాలు। ద్వైపః। వైయాఘ్రః।
యీ పులితోలుం గప్పిన రథం పేళ్లు। పాండుకంబలీ। నకారాంతం। తెల్లకంబళి
గప్పిన రథం పేరు। కాంబలః। కంబళి చేత పాదగబడ్డ రథం పేరు। వాస్త్రః
వస్త్రం చేత కప్పబడిన రథం పేరు। ఆది శబ్దం చేత నర్త్మా మొదలుగ కప్ప
బడిన రథాలకు పేళ్లు। ద్వైప శబ్దం మొదలు వాస్త్ర శబ్ద పర్యంతమయి
న శబ్దాలు మూడు లింగాలయందు వర్తించును। రథ్యా। రథకట్యా।
యీ రథసమూహం పేళ్లు। ధూః। రేఫాంత స్త్రీలింగం। యానముఖం। యీ
రెండు రథం మొదలయిన వాహనాదుల ముందరి దిక్కుం పేళ్లు। అక్షః

క్షత్రియ వర్గ

రథిః। యింకక్కుళబండి [illegible] యుకరుచుయినకొంది సెగలు మిగుల్పైన రథాన

యువాలకు పేరు। వర్త్రం। రథాంగం। యీ౩ బండికండోరేళ్లు। నేమిః। ప్రధి

యీ౩ బండికమ్మపేళ్లు। పిండికా। నాభిః। యీ౩ బండికండ్లనడిమిపేస్తు। అ

క్షిః బండికల్లు జూరకుండానుయురుసుకానన్ను। వేశిన [illegible] లపేరు। రథగు

ప్తిః। వరూథః। యీ౩ రథరక్షార్థమై గప్పేవానె ప్రుచర్మాదులకు పేళ్లం

రథికరక్షార్థమై రథమందు జాయుబడిన స్థానవిశేషంపేళ్లని కొందరం

దురు। కూబరః। యుగంధరః। యీ౩ నొగపేళ్లు। అనుకర్షః। నొగక్రిందనుం

డే కొడిపిట పేరు। ప్రాసంగః। మొదటికొంది గాకే రెండోకొంది పేరు। యిరా

నం। యుగ్యం। పత్రం। ధోరణం। యీ౪నాలుగు యేనుగ గుర్రంమొదల

యినసర్వమైనవాహనాదులకుపేళ్లు। పరంపరావాహనం। వై

నితకం। యీ౨ తవిగిను పేరాకు పేళ్లు। ఆధోరణః। హాస్తిపకాః। హాస్త్యారో

హాః। సాద్యాదినకారాంతం। యీ౪నాలుగున యేనుగవావటుని పేళ్లు

నియంతా। ఋకారాంతం। ప్రాజితా। ఋకారాంతం। యంతా। ఋ

కారాంతం। సూతః। క్షత్తా। ఋకారాంతం। సారథిః। సవ్యేష్ఠాః। ఋ

కారాంతంగాను కొందరు చెప్పుదురు। సవ్యేష్ఠ దక్షిణస్థౌ చ। అని త్రి

కాండశేషమందు। అకారాంతమని కొందరందురు। సూతః। క్షత్తా

నియంతా చ యంతా సవ్యేష్ఠ ఏవ చ। అని అమరమాలయందు।౭

శ్రీ అమరకోశమునకు ఆంధ్ర భాషా వ్యాఖ్యానం [illegible]

దక్షిణస్థః। రథకుటుంబిః। నకారాంతం। యీ౭ సారథి పేళ్లు। రథిన। కారాం

తం। స్యందనారోహః। యీ౩ రథంమీదనుండి పోట్లాడేవాని పేళ్లు। అశ్వా

రోహః। సాదీ। యీ౨ శబ్దం నకారాంతం। యీ౨ గుర్రపు రౌతుల పేళ్లు। భ

టః। యోధాః। యోద్ధా। ఋకారాంతం। యీ౩ యుద్ధము జేసేవా

నికి పేళ్లు। సేనారక్షాః। సైనికాః। యీ౨ దండుగావేతలాండ్ల పేళ్లు। సై

న్యాః। సైనికాః। యీ౨ సేనయందువుండే చతురంగబలాల పేళ్లు। స

హస్రాః। సహస్రీ। నకారాంతం। యీ౨ వెయ్యింటికి ఒక్కడగల గుర్రాలు

మొదలయినవాటికి కర్తలయినవారి పేళ్లు। పరిధిస్థః। పరిచరః।

యీ౨ అక్షకం అండేవానికి పేళ్లు। సేనకు రక్షార్థమై తిరిగి తేచ్చేపేళ్ల

ను। సేనానీః। ఈకారాంతం। పుల్లింగం। వాహినీపతిః। యీ౨ దళవా

యికి పేళ్లు। కంచుకః। వారవాణః। యీ౨ బొందళం పేళ్లు। సారసనం। అ

ధికాంగః। యీ౨ బొందళం దాటు కొన్న వారు గట్టిగాను వీరు దగట్టే

తాటి పేళ్లు। శీర్షకం। శీర్షణ్యం। శిరస్త్రం। యీ౩ [illegible] పేళ్లు। త

నుత్రం। వర్మ। నకారాంతనపుంసకలింగం। దంశనం। ఉరశ్ఛదః। కంక

టకః। జగరః। యీ౬ శబ్దం జెకారాదిపాద్యం। [illegible]

స్సనాహానిదం రక్షైదః అని [illegible]। కవచః। యీ౭ [illegible]

రుపేళ్లు। ఆముక్తః। ప్రతిముక్తః। పినద్ధః। అపినద్ధః। యీ౪ రథరంపు

క్షత్రియవర్గ

బత్తి కాక మొదలైన వాటికి పేళ్లు| సన్నద్ధః| వర్మితః| సజ్జః| దంశితః| వ్యూ
ఢకంకటః| యీ౫ జోడు దొడుగుకొన్న వాని పేళ్లు| ఆముక్త శబ్దం మెండ
బు పుస్తకం ప్రతి శబ్దం పరియుంతమైన| శబ్దాయుమహాదం [illegible]
యీ౨ గుపత్ర్తించును| కావచికం| యీ౨ శబ్దం జోడు దొడుగుకున్న వారి
సమూహాం పేళ్లు| పదాతిః| పత్తిః| పదగః| పదాతిగః| పదాజిః| పద
గః| పదికః| యీ౭ నడ్చి కాలిబంట్ల పేళ్లు| పాదాతం| కాలిబంట్ల సమూ
హాం పేరు| శస్త్రాజీవి| కాండపృష్ఠః| యంధికః| ఆయుధికః| యీ
శస్త్రా ఆయుధాలు ధరించి బ్రతికే వాని పేళ్లు| కృతహస్తః| సుప్రయో
గవిశిఖః| కృతపుంఖః| యీ౩ గురి దప్పకుండా వెయ్య నేర్చిన విలు
కాని పేళ్లు| అపరాద్ధపృషత్కః| యీ శబ్దం గురి దప్పవేసే విలుకాని పేళ్లు
ధన్వీ నకారాంతం| ధనుష్మాన్| ధానుష్కః| నిషంగీ| నకారాంతం| అస్త్రీ
నకారాంతం| ధనుర్ధరః| యీ౭ న్ని విలుకాని పేళ్లు| కాండవాన్| నకా
రాంతం| కాండీరః| అమ్ము పట్టేవాని పేళ్లు| శాక్తీకః| శక్తిహేతికః| యీ౨
అన్న శక్తి అనే ఆయుధం ధరించే వాని పేళ్లు| యాష్టీకః| పారశ్వ
ధికః| యీ౨ వరుసనె గుదియను గండగొడ్డలి అనే ఆయుధం గా గలిగిన
వాని పేళ్లు| నైస్త్రింశికః| అసిహేతిః| యీ౨ ఖడ్గం పట్టే వాని పేళ్లు| ప్రాసికః| కౌం
తికః| యీ౨ యీటె పట్టే వాని పేళ్లు| చర్మీ నకారాంతం| ఫలకపాణి

యీ౨ డాలు పట్టే వాని పేళ్లు| పతాకీ| నకారాంతం| వైజయంతికః| యీ౨
టెక్కెం పట్టే వాని పేళ్లు| అనుప్లవః| సహాయః| అనుచరః| అభిచరః| యీ౪
సహాయం వచ్చిన వాని పేళ్లు| పురోగః| అగ్రేసరః| ప్రష్ఠః| అగ్రసరః| పురో
గమః| పురోగామీ నకారాంతం| యీ౬ ముందర బాయే వాని పేళ్లు|
మందగామీ నకారాంతం| మందరః| యీ౨ మెల్లిగా నడిచే వాని పేళ్లు| జం
ఘాలః| అతిజవః| యీ౨ అతివేగంగా నడిచే వాని పేళ్లు| జంఘాక
రికః| జాంఘికః| యీ౨ దూరంగా జోయి అక్కడి వార్త తెలిసి దిగస్తున్న
అందు వాడనే పేళ్లు| తరస్వీ నకారాంతం| త్వరితః| వేగి నకారాంతం| ప్ర
జవీ నకారాంతం| జవనః| జవః| యీ౬ అతివేగం గల వాని పేర్లు ఇందులో
తు| జయ్యః| యీ శబ్దం గెలువశక్యమయిన వాని పేరు| జేయః| గెలు
వదగిన వాని పేరు| జైత్రః| జేతా| ఋకారాంతం| యీ౨ గెలిచే
వాని పేళ్లు| అభ్యమిత్రీయః| అభ్యమిత్రీయః| అభ్యమిత్రః| యీ౩ శత్రువులకు ఎదురుగా బాయే వాని పేళ్లు| ఊర్జస్వలః| ఊ
ర్జస్వీ| నకారాంతం| యీ౨ అధికమైన బలము గల వాని పేళ్లు| ఉరస్వాన్
ఉరసిలః| యీ౨ వెడల్పు అయిన రొమ్ము గల వానికి పేళ్లు| రథీ నకారాంతం| రథికః| రథినః| రథికారాంతం| యీ౩ రథము గల వానికి పేళ్లు| అనుకామీ
ధము విడాడనుండే రాజులు పిలుచ లయిన వారికి పేళ్లు| అనుకామీనః| యీ
శబ్దం యథేష్టంగా జాయే వానికి పేళ్లు| అత్యంతీనః| యుద్ధాలయం

క్షత్రియ వర్గ

దుమొక్క — నమిక్కి బాయ్యెవాని పేరు। శతాంగః శరికః విశ్రాంతః
యీ ౩ శతాంగాలుని పేళ్లు। జేతా బుంతాం రాంతం। జిష్ణుః। జిష్ణుకః। యీ
౩ గెలిచే స్వభావము గలవాని పేళ్లు। సాంయుగినః యీ శబ్దము
ద్ధమందు నేర్పరి అయిన వాని పేరు। యీ పూర్వమందు చెప్పబడిన
శస్త్రాజీవ శబ్దం మొదలు సాంయుగిన శబ్దం పర్యంతమైన శబ్దాలు
మూడు లింగాలయందు వర్తించును। ధ్వజినీ। వాహినీ। సేనా। పృత
నా। అనీకినీ। చమూః। వరూధినీ। యీ ౭ న్ని సేనకు పేళ్లు। బలం। సైన్యం। ౨
చక్రం। అనీకం। యీ నాలుగు సేనాంగాలైన గజాదులు కున్న సేనకున్న
పేళ్లు। వ్యూహః। యీ శబ్దం యుద్ధాస్థానంగాను చతురంగ బలాలను
పొంకు చేయుట కు పేళ్లు। దండః। యీ శబ్దం మొదలయిన విశ్యూహ
భేదాలు। ఆది శబ్దంచాతను భోగ మండలాసంహతాలనే మూడు
భేదాలు చెప్పబడెను। అడ్డముగా పొంకు చేయుట దండము ప్రదరకాక
క్షనందులు। పదివేడున్న దండభేదాలు। చక్రముగా పొంకు చేయుట
భోగము। గోమూత్రికా పొంకు సంచారి శకట నరపతం తి కలనే ఆ
యిదు భోగ భేదాలు। మండలాకారముగా పొంకు చేయుట మండల
ము। సర్వతోభద్ర దుర్జయాదులు మండల భేదాలు। బలాలను ప్రు
త్యేకంగా పొంకు చేయుట సంహతము। అర్ధచంద్రాదులు సంహ

హత భేదాలు। ప్రత్యాసారః। సేన వెనక నిల్చే దండు వారి పొంకు పేరు
ప్రతిగ్రహాః। ప్రధానమయిన సేనకు అనిగానుండే మూక పేరు। పత్తిః। ౧
యీ శబ్దం మొదలు అక్షౌహిణీ పర్యంతమయిన శబ్దాలు చెప్పే
నా విశేషాల పేళ్లు। వొకయేనుగా నున్నవొక రథమున్న మూడు గుర్రా
లున్న అయిదుగురు కాలిబంట్లున్న కలిగినది పత్తి। యీ పత్తే మొదలైన
చతురంగ బలాలనున్న యెందోత్తరంగా నుత్రిగుణీకృతన్ని సేనాము
ఖం మొదలు అక్షౌహిణి పర్యంతమైన సేనాభేదాలకు। పరిదానికి సమకైతే
నువారక అక్షౌహిణి అనిపించుకొనును। ఇటునను। మూడు యేనుగలున్న
మూడు రథాలున్న తొమ్మిది గుర్రాలున్న పదిహేను గుంపు కాలిబంట్లున్న
కలిగిన దాని పేరు। సేనాముఖం అనబడును। తొమ్మిది యేనుగలున్న
తొమ్మిది రథాలున్న యిరువై యేడు గుర్రాలున్న నలుబై అయిదుగురు
కాలిబంట్లున్న కలదాని పేరు గుల్మః అనబడును। యిరువై యేడు యే
నుగలున్న యిరువై యేడు రథాలున్న యెనుబై యొక్క గుర్రాలున్న నూ
టముప్పై అయిదుగురు కాలిబంట్లున్న కలదాని పేరు గణః అన
బడును। ౮౧ యేనుగలున్న ౮౧ రథాలున్న ౨౪౩ గుర్రాలున్న ౪౦౫ కాలి
బంట్లున్న కలదాని పేరు వాహిని అనబడును। ౨౪౩ యేనుగలున్న
రథాలున్న ౭౨౯ గుర్రాలున్న ౧౨౧౫ కాల్బంట్లున్న కలదాని పేరు
పృతనా అనబడును। ౭౨౯ యేనుగలున్న ౭౨౯ రథాలున్న ౨౧౮౭

క్షత్రియవర్గ

త్రాలున్ను ౩౬౪౫ కాల్బలమున్ను గలదానిపేరు। చమూః అనబడును
౨౧౮౭ యేనుగలున్ను ౨౧౮౭ రథాలున్ను ౬౫౬౧ గుఱ్ఱాలున్ను ౧౦౯౩౫
కాల్బలమున్ను గలదానిపేరు అనీకినీ అనబడును। ౨౧౮౭౦ యేనుగ
లున్ను ౨౧౮౭౦ రథాలున్ను ౬౫౬౧౦ గుఱ్ఱాలున్ను ౧౦౯౩౫౦ కాల్బ
లమున్ను గలదానిపేరు అక్షౌహిణి అనబడును। సంపత్ దకారాంత స్త్రీ
లింగం। సంపత్తిః। శ్రీః। లక్ష్మీః। యీ ౪ సంపద పేళ్లు। విపత్తిః। విపత్ యీ ౨
దకారాంతాలు। యీ మూడున్ను ఆపద పేళ్లు। ఆయుధం। ప్రహరణం।
శస్త్రం। అస్త్రం। యీ ౪న్ను ఆయుధమాత్రానకు పేళ్లు। కొందరు శస్త్రాల సంజ్ఞా
ఖడ్గాదులున్ను అస్త్రాలనంగా శరాలున్ను। అని భేదంగా చెప్పుదురు
శస్త్రాస్త్రబహుత్వాత్ మంత్రైః అని దేవీపరస్తోత్రమందున్న భేదంగా
నుచెప్పినాండు గనక। ధనుః సకారాంత నపుంసకలింగం। అకారాంత
పుల్లింగమున్ను గద్దు। ధనుర్వంశవిశుద్ధోపి నిర్గుణః కిం కరిష్యతి
అని ప్రయోగము। శరావాసో ధనుస్త్రీ స్యాత్। అని త్రికాండశేష
మందు ఉకారాంత స్త్రీలింగముగాను ప్రయోగము। చాపః। ధన్వన
కారాంతం నపుంసకలింగం। శరాసనం। కోదండం। కార్ముకం। ఇష్వా
సః। యీ ౮న్ను విల్లు పేళ్లు। కౌలపృష్ఠం। కర్ణుని విల్లుపేరు। గాండీవః
అర్జునుని విల్లుపేరు। అజగవః। శివుని విల్లుపేరు। కోటిః। అటనీ। యీ

అమరము ఆంధ్రవ్యాఖ్యానం కాం॥౨ వ---౮

౨ అర్త్నీ ధనుష్కోటులు పేళ్లు। గోధాతలం జ్యాఘాతవారణే అని హారావళి
ప్తనః వింటినారి తాకిన పేరు। మౌర్వీ। జ్యా। సింజినీ। గుణః। యీ ౪ వింటినారిపే
ళ్లు। ప్రత్యాలీఢం। ఆలీఢం। యీ ౨ ఆదిశబ్దం చేత సమపదవిశాఖమండల
శబ్దాలు ౩ చెప్పంతుంది గనుక యీ ౫న్ను యుద్ధమందు విలుకాడు
నిలుకడ పేళ్లు। ఎడమకాలు ముందరికి చాచి కుడికాలు వెనకతట్టుంచితే
ప్రత్యాలీఢమనబడును। కుడికాలు ముందరికి చాచి యెడమకాలు వెనక
కు వుంచితే ఆలీఢమనబడును। రెండుకాళ్లున్ను సమముగా నిలుచుంటే సమప
దమనబడును। రెండుకాళ్ల నడుమ నున్న బారెడు యెడముగా నిల్చుటని వి
శాఖమనబడును। రెండుకాళ్లున్ను మండలముగా నిలుచుంటే మండలమ
నబడును। లక్ష్యం। లక్షం। శరవ్యం। యీ మూడు గురిపేళ్లు। శరాభ్యాసనం। ఉ
పాసనం। యీ ౨ విలువిద్యపేళ్లు। పృషత్కః। బాణః। విశిఖః। అజిహ్మగః। ఖ
గః। కలంబః। మార్గణః। శరః। పత్రీ నకారాంతం। రోపః। ఇషుః। యీ
శబ్దం స్త్రీలింగపుల్లింగాలయందు గద్దు। యీ ౧౧ అమ్ముల పేళ్లు। ప్రక్ష్వేడనాః। నా
రాచాః। యీ ౨ నారసాల పేళ్లు। పత్రః। వాజః। యీ ౨ గరిపేళ్లు। ముందర చెప్పి
౨౦౪ నిరస్తాదిశబ్దాలు మూడు లింగాలయందు వర్తించును। నిరస్తః। వేయబడ్డ
బాణంపేరు। దిగ్ధః। లిప్తకః। యీ ౨ విషంపూశిన బాణానకు పేళ్లు। తూణః।
ఉపాసంగః। తూణీరః। నిషంగః। ఇషుధిః। తూణీ। యీ ౬ అమ్ములపొది
కి పేళ్లు। ఖడ్గః। నిస్త్రింశః। చంద్రహాసః। అసిః। రిష్టిః। యీ శబ్దం పోలాదిలో
౨౦ దిన్ని గద్దు। చంద్రహాసస్త్రీ నిస్త్రింశా ష్టే ... అని త్రి

తాంతశ్శేషనము । శాస్త్రీయుతః । కుంతలా ప్రాశః శరవాలః । యీ శబ్దం వకా
రయుక్తము । దంతెచ్చిగిత దేలూ సశరవాలాః పదాతయః । అనిమా
ఖవుండు డుంశ్లేష । పక్షారయుక్తమని కొందరందురు । నిషఙ్గా తక్కరపాల
కః । అనియుమకం । న్యవాకాః । యీ ఖడ్గం పేళ్లు । సరుః । యీ శబ్దం ఖడ్గంపిడు
దలయిన ఆయుధాల పిడికి పేరు । మేఖలా । యీ శబ్దం ఆయుధం జార
కుండా సుమణికట్టున కట్టెకట్టు పేరు । ఫలకం । ఫలం । చర్మ । యీ శబ్దం వకా
రాంతనపుంసకం । యీ౩ అరిగె పేళ్లు । సంగ్రాహః అరిగె పడి పేరు । ద్రు
ఘణః ముద్గరః ఘనః । యీ౩ యినుపగుదియ పేళ్లు । ఈళీ । కరవాలికా
యీ౨ చురుకత్తికి పేళ్లు । బిందివాలః సృగః । యీ౨ బల్లెముల పేళ్లు । ప
రిఘః పరిఘాతనః । యీ౨ యినుపకట్లగుదియ పేళ్లు । కుంతారః
స్వధితిః పరశుః పరశ్వధః । యీ నాలుగు గండ్రగొడ్డలి పేళ్లు । శస్త్రీ అ
సిపుత్రి ఛురికా అసిధేనుకా । యీ నాలుగు సురియ కత్తి పేళ్లు । శ
ల్యం శంకుః । యీ౨ శలకట్టె పేళ్లు । సర్వలా తోమరః । యీ౨ సన్నైజాపే
క్షః । సర్వలా శబ్దం దంత్యాది తాలవ్యాది గద్దు । శాంధ్వాంశర్వలాంశ
లాముః । అని శబ్దభేదము । ప్రాసః కుంతః । యీ౨ యీటె పేళ్లు । కో
ణః పాళిః అశ్రుః । యీ శబ్దం అస్రిః అనిగద్దు । కోటిః । యీ౨ ఆయు
ధాల కొనలకుం పేళ్లు । సర్వాభిసారః సర్వసంహనః । సర్వసన్నహనం । యీ
ము చతురంగబలాల యొక్క ఆయుత్తపాటు పేళ్లు । లోహాభి

సారః । యీ శబ్దం మహానవమ్యాదులయందుగాని యుద్ధాలకుంపాయేటి
ప్పుడుగాని ఆయుధధరులయిన రాజులకుం నీరాజన మిచ్చుటకు పేరు
అభిషేణనం । యీ శబ్దం సేనతో శత్రుసేనకు ఎదురుగా పోవు
టకు పేరు । యాత్రా వ్రజ్యా అభినిర్యాణం ప్రస్థానం గమనం గమః
యీ౬ గెల్వనిశ్చయించిన రాజుప్రయాణం పేళ్లు । ఆసారః ప్రసరణం । యీ౨ సే
న అంతటా చెరసుంటకు పేళ్లు । ప్రచక్రం । యీ శబ్దం కదలిన సేనకు పేరు । యీ
శబ్దం మూడులింగాలయందుం గద్దు । ప్రచక్రం చలితం స్యాత్ అని అమర
మాలయందు । అభిక్రమః । యీ శబ్దం భయములేని పురుషుండు శత్రుసే
లకుం రణమందు యెదురుగాం బోవుటకు పేళ్లు । వైతాళికాః బోధకరాః యీ
౨ రాజులకుం మేలుకొలిపే పాఠకుల పేళ్లు । చాక్రికాః ఘాంటికాః
యీ౨ మంగళగానము స్తోత్రంచేసే వారి పేళ్లు । మాగధాః మగధాః
యీ౨ వంశావళి కానియాడేవారి పేళ్లు । వందినః స్తుతిపాఠకాః యీ౨
పరాక్రమాదులు పొగడేవారి పేళ్లు । వందిశబ్దం నకారాంతం । సంశప్త
కాః । యీ౨ యుద్ధమందు పాట్టు బెట్టుకొని మరలని వారికి పేళ్లు । రేణుః
స్త్రీలింగపుంల్లింగాలయందుం గద్దు । ధూళిః । ఇకారాంత స్త్రీలింగం । పాం
సుః । ఉకారాంతః పుంల్లింగం । రజః । సకారాంత నపుంసకం । యీ౪ ...
యీ... పేళ్లు । పాంసు శబ్దం తాలవ్యాది దన్త్యాది గద్దు । తాం
శుః అపి దంత్యస్స్యాత్ శంబశ్యానేన పాంశవః అని చూర్ణికాః । ధూళిః । యీ

క్షత్రియవర్గ

ఏయేందయినా హారవస్తువు షొడికి పేళ్లు। ప్రసారము తాగరాడిన ద్రవ్యాశి
కి పేరని కొందరందురు। ప్రాణాః ద్రవ్యాశస్సు శర్కరాలని శాశ్వతనిఘం
టుయందు। సముత్ఫింజిః పింజులః। యీ౨ విపత్తియిన్ని తవిగిన సేన వెం
దలయినవానికి పేళ్లు। పతాకా। వైజయంతీ। కేతనం। ధ్వజః। యీ౪రవె
క్కైము పేళ్లు। వీరాశంసనం యీశబ్దం కడిఖండాలైన గజాశ్వాదులవా
త అతిభయంకరమైన యుద్ధభూమికి పేరు। అహంపూర్వికా। యీశబ్దం
నేనె ముందరయుద్ధం చేసెనని యోధులు తమలో తాముపలుకుటకు పేరు
ఆహోపురుషికా। యీశబ్దం గర్వంతనయందున్న ప్రతిపాతవయిన
శక్తి తనయందుగద్దని తలంచుటకు పేరు। అహమహమికా। యీశబ్దం నే
నే నవంధుర్ఘతనని పరస్పరమున్న వీరులయొక్క అహంకారంపేరు। ద్రవిణం
తరః। సహః। యీ౩ న కారాంత నపుంసకలింగాలు। బలం। శౌర్యం। స్థామ। శు
ష్మ యీ౨న కారాంత నపుంసకలింగాలు। వీర్యం। శక్తిః। పరాక్రమః। ప్రా
ణః। యీ౧౧న్ని బలిమికి పేళ్లు। విక్రమః। అధికమయిన బలిమికి పేళ్లు। వీ
రపానం। యీశబ్దం యుద్ధానకు బోయేప్పుడుగాని యుద్ధంఅయిన
వెనకగాని వీరులు చేసే మద్యపానంపేరు। యుద్ధం। ఆయోధనం। జన్యం। ౨
ప్రధనం। ప్రవిదారణం। మృధం। ఆస్కందనం। సంఖ్యం। సమీకం। సాంపరా
యికం। సమరః। అనీకః। రణః। కలహః। విగ్రహః। సంప్రహారః। అభిసంపాత

౨౦౭

తః। కలిః। సంస్ఫోటః। సంయుగః। అభ్యామర్దః। సమాఘాతః। సంగ్రా
మః। అభ్యాగమః। ఆహవః। సముదాయః। సంయత్ తకారాంత స్త్రీలిం
గం। సమితిః। ఆజిః। సమిత్ తకారాంతస్త్రీలింగం। యుత్। తకారాంతస్త్రీ
లింగం। సంయత్ ఆజి శబ్దాలు పుల్లింగాలున్నగలవు। రవేణ భీష్మా
ర్జున వర్తి విరసంయుత్యతాత్ స్మృతాతవె అనిదండి ప్రయోగము। వా
హానాజని వహాసొస సాంరాజ్ఞాలని మాఘమందు ప్రయోగము ౭
యీ౩౦న్ని యుద్ధం పేళ్లు। నియుద్ధం। యీశబ్దం బాహ్లు మొదలైనవా
టిచేసు గుంట్లాడుటకు పేరు। తుములం। యుద్ధమందు రెండు సేనలున్న
బాహ్మిగాదాకుంటకు పేరు। బాహ్మి పొట్లాడుటకు పేరు। తూ పములో తాకు
ల్కాఅని అకారాంతశేషము। క్ష్వేడా। సింహనాదః। యీ౨ యుద్ధమందుయో
ధులయొక్క పెడబొబ్బకు పేరు। ఘటా। యీశబ్దం యేనుగల గుంపుపేరు
యుద్ధాదులయందు యేనుగల ఆయత్తుపాటని కొందరందురు। క్రం
దనం। యీశబ్దం యుద్ధమందు యోధులయొక్క ప్రాతికము పేరు। యు
ద్ధమందు పరస్పరమున్న స్పర్ధచాతనాడే వీరాలాపాలని కొందరం మగు
బృంహితం। యీశబ్దం యేనుగ ప్రాతకు పేరు। విస్ఫారః। యీశబ్దం వి
ల్లు మ్రోతకు పేరు। విస్ఫారః అనిన్ని పాఠంగద్దు। పటహః। ఆడంబరః। యీ౨
యుద్ధమందలి నిస్సాణంపేరు। ప్రసభం। బలాత్కారః। హఠః। యీ౩ బ

లాత్కారం పేళ్లు। స్ఖలితం ఛలం। యీ౨ యుద్ధమందు మరపేద తప్పు
టకు పేరు। లబ్ధ అజన్యం। ఉత్పాతః। ఉపసర్గః। యీ౩ ఉత్పాతం పేళ్లు। మూ
ర్ఛా। కశ్మలం। మోహః। యీ౩ మూర్ఛ పేళ్లు। మూర్ఛ అనుప
అవమర్దః। పీడనం। యీ౨ శత్రువులు చేయు దేశం యొక్క రాయిడికి
పేళ్లు। అభ్యవస్కందనం। అభ్యాసాదనం। యీ౨ మీదపడి పరచక్రమునా
క్రమించుట పేళ్లు। విజయః। జయః। యీ౨ గెలుపు పేళ్లు। వైరశుద్ధిః। ప్రతీ
కారః। వైరనిర్యాతనం। యీ౩ పగదీర్చుట పేళ్లు। ప్రద్రావః। ఉద్ద్రావః। సం
ద్రావః। విద్రావః। విద్రవః। ద్రవః। అపక్రమః। అపయానం। యీ౮ ఎనిమిది పారి
పోవుటకు పేళ్లు। పరాజయః। యుద్ధమందు ఓడిపోవుటకు పేరు। పరాజితః।
పరాభూతః। యీ౨ యుద్ధమందు ఓడినవానికి పేళ్లు। నష్టః। తిరోహి
తః। యీ౨ యుద్ధమందు ఓడి దాగున్నవాని పేళ్లు। ప్రమాపణం। నిబ
ర్హణం। నికారణం। విశారణం। ప్రవాసనం। పరాసనం। నిషూదనం
నిహింసనం। నిర్వాపణం। సంజ్ఞపనం। నిర్గ్రంథనం। అపాసనం। నిస్త
ర్హణం। నిహననం। క్షణనం। పరివర్జనం। నిర్వాసనం। విశసనం
మారణం। ప్రతిఘాతనం। ఉద్వాసనం। ప్రమథనం। క్రథనం। ఉజ్జా
సనం। ఆలంభః। పింజః। విశరః। ఘాతః। ఉన్మాథః। వధః। యీ౨౭ చంపు
ట పేళ్లు। పంచతా। కాలధర్మః। దిష్టాంతః। ప్రలయః। అత్యయః। అంతః।

నాశః। మృత్యుః। మరణం। నిధనం। యీ౧౦ మరణము పేళ్లు। పరా
సుః। ప్రాప్తపంచత్వః। పరేతః। ప్రేతః। సంస్థితః। మృతః। ప్రమీతః। యీ౭
చచ్చినవానికి పేళ్లు। చితా। చిత్యా। చితిః। యీ౩ కాడు పేళ్లు। కబంధః
యుద్ధాలయందు తలలేని మొండెము పేరు। శ్మశానం। పితృవనం। యీ౨ వల్లకా
డు పేళ్లు। కుణపః। శవం। యీ౨ శవము పేళ్లు। ప్రగ్రాహః। ఉపగ్రహః।
బందీ। యీ౩ చెరబట్టి తెచ్చిన స్త్రీలు మొదలయిన వారికి పేళ్లు। కారా। బం
ధనాలయం। యీ౨ చెరసాల పేళ్లు। అసుః। ప్రాణాః। యీ౨ ప్రాణ
ల పేళ్లు। యీ౨ శబ్దాలు పుల్లింగాలు బహువచనమందే వర్తించును। ప్రా
